సమావేశము - IV
వాల్యూము - I
నెం. 6

వెల : రూ. 15-00
17 మార్చి, 2016
గురువారం,
(శక సం. 1937,
ఫాల్గుణం - 27)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>


| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | సభా కార్యక్రమము :<br>వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 13 |
| 3. | జీరో అవర్ | ... | 13 |
| 4. | 2016-17 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెటు)పై - సాధారణ చర్చ (రెండవ రోజు) (కొనసాగింపు) | ... | 19 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (నాల్గవ సమావేశము - ఆరవ రోజు)

## గురువారం, మార్చి 17, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్.

### రోడ్ల అభివృద్ధి

ప్రశ్న నెం . 31(1700)

శ్రీ మర్రి జనార్ధన్ రెడ్డి (నాగర్ కర్నూల్)- గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో ముమ్మరంగా రోడ్లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

ఆ) ఇందులో భాగంగా, ప్రతి గ్రామానికి మెరుగైన రోడ్లు, ప్రతి మండల ప్రధాన కార్యస్థానం నుండి జిల్లా ప్రధాన కార్యస్థానం వరకు రెండు లేన్ల రోడ్లు , ప్రతి జిల్లా ప్రధాన కార్యస్థానం నుండి రాష్ట్ర రాజధానికి నాలుగు లేన్ల రోడ్లను వేస్తున్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, ప్రస్తుతం ఈ రోడ్ల నిర్మాణం ఏ దశలో ఉన్నది;

ఈ) ఇందుకు ఖర్చు చేస్తున్న మొత్తం ఎంత?

రోడ్లు, భవనాల శాఖా మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు): అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) రోడ్ల నిర్మాణ దశ వివరాలను అనుబంధం-ఎ రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

ఈ) ప్రతి పథకానికి ఖర్చు చేయాల్సిన మొత్తాల వివరాలను అనుబంధం -బి రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

అనుబంధం - ఎ

**మండలం నుండి జిల్లా ప్రధాన కార్యస్థానాలకు :**

తెలంగాణా రాష్ట్రంలో 451 మండలాలు ఉన్నాయి. ఇందులో జిల్లా ప్రధాన కార్యస్థానాలకు రెండు రోడ్లతో అనుసంధానం లేని 145 మండలాలు ఉన్నాయి. ప్రస్తుతం ఇవి సింగిల్ లైన్ రోడ్లు, వీటిని రెండు లేన్ల ప్రమాణాలకు విస్తరించాల్సి ఉంటుంది. రూ. 2504 కోట్ల వ్యయంతో 1883 కి.మీ. పొడవు వర్తింపుతో రెండు లైన్ల అనుసంధానంతో ఈ 145 మండలాల నుండి జిల్లా ప్రధాన కార్యస్థాలను అనుసంధానించేందుకు 139 పనులను మంజూరు చేయడమయింది. పనులను అప్పగించడమయింది, ఇవి కొనసాగుతున్నాయి.

**ప్రణాళిక పథకాలు, నాబార్డ్ క్రింద విస్తరణ :**

మండలం నుండి జిల్లా ప్రధాన కార్యస్థానానికి విస్తరణతో పాటుగా ప్రణాళిక పథకాలు, నాబార్డ్ క్రింద ముఖ్యమైన రోడ్లపై రెండు లైన్లకు విస్తరించడాన్ని కూడా చేపట్టడమవుతున్నది. ప్రణాళిక క్రింద రూ.5364 కోట్ల వ్యయంతో 3677 కి.మీ. పొడవు వర్తింపుతో 348 పనులు, నాబార్డు క్రింద రూ.190 కోట్ల వ్యయంతో 194 కి.మీ. పొడవు వర్తింపుతో 30 పనులను మంజూరు చేయడమయింది. పైన పేర్కొన్న 378 పనులలో, రూ.4226 కోట్ల వ్యయంతో 2932 కి.మీ. పొడవు వర్తింపుతో 324 పనులకు అప్పగించడమయింది, పనులు కొనసాగుతున్నాయి. త్వరలోనే మిగులు పనులను కూడా అప్పగించడమవుతుంది.

**పిఆర్ఎఫ్ పథకం :**

ఈ పథకం క్రింద, రూ. 615 కోట్ల వ్యయంతో (695 కి.మీ. పొడవు వర్తింపుతో 58 పనులు మంజూరై, అప్పగించడమయింది. ఇందులో రూ.317 కోట్ల వ్యయంతో 381 కి.మీ. వర్తింపుతో 345 పనులను పూర్తి చేయడమయింది, మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయి.

**జిల్లా నుండి రాష్ట్ర రాజధాని :**

రెండు జిల్లాలు ఖమ్మం, నిజామాబాద్ మినహా రాష్ట్ర రాజధానికి నాలుగు లేన్ల అనుసంధానంతో అన్ని జిల్లా ప్రధాన కార్యస్థానాలను అనుసంధానించడమయింది. ఖమ్మం నుండి సూర్యాపేట వరకు, ఎన్‌హెచ్‌గా స్థాయిని పెంచడానికి కేంద్రప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. సూర్యాపేట నుండి రాష్ట్ర రాజధాని వరకు ఎన్‌హెచ్‌ఎ నిర్వహించే నాలుగు లేన్ల అనుసంధానం ఉన్నది. డిచ్‌పల్లి నుండి నిజామాబాద్ వరకు నాలుగు లేన్ల విస్తరణ పురోగతిలో ఉన్నది, డిచ్‌పల్లి నుండి రాష్ట్ర రాజధాని వరకు ఎన్‌హెచ్ఎఐ నిర్వహిస్తున్న నాలుగు లేన్ల అనుసంధానం ఉన్నది.

**నియతికాలిక రెన్యువల్ కార్యక్రమం :**

పై పథకాలను అదనంగా, 5427 కి.మీ. పునరుద్ధణలు, పటిష్టపరిచే కార్యక్రమాలను చేపట్టడమయింది. ఇప్పటివరకు 4030 కి.మీ. పొడవును పూర్తి చేయడమయింది.

**గ్రామాలకు రోడ్లు :**

నాబార్డు పథకం క్రింద డబ్ల్యుబిఎం/మట్టి రోడ్లు నుండి బిటి రోడ్ల వరకు స్థాయిని పెంచడం కోసం ఆర్ & బి శాఖ అధికార పరిధిలోని మెటల్, మట్టిరోడ్లు అంటే అన్ని బిటి యేతర రోడ్లను ప్రతిపాదించడమయింది. నాబార్డు క్రింద రూ.196 కోట్ల వ్యయంతో 235 కి.మీ. పొడవు వర్తింపుతో 27 పనులను చేపట్టడమయింది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు
రోడ్లు, భవనాల శాఖ మంత్రి

**అనుబంధం - బి**

ప్రతి పథకం కోసం ఖర్చు చేయాల్సిన మొత్తాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | పథకం | కి.మీ. / వంతెనల సంఖ్య | వ్యయం రూ. కోట్లలో |
|---|---|---|---|
| 1. | మండలం నుండి జిల్లా ప్రధాన కార్యస్థానాలకు | 1883 కి.మీ. | 2504 |
| 2. | ప్రణాళిక పనుల విస్తరణ | 3677 కి.మీ. | 5364 |
| 3. | నాబార్డు | 428 కి.మీ. | 386 |
| 4. | సిఆర్ఎఫ్ | 695 కి.మీ. | 615 |
| 5. | ప్రణాళిక, నాబార్డు క్రింద వంతెనలు | 425 | 1945 |
| 6. | పునరుద్ధరణ | 5427 కి.మీ. | 1588 |
| | మొత్తం | 12110 కి.మీ. + 425 | 12402 |

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు
రోడ్లు, భవనాల శాఖ మంత్రి

శ్రీ మర్రి జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో పెద్దఎత్తున రోడ్లన అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా; ఏ రాష్ట్రానికైనా, రాష్ట్రం గానీ, దేశంగానీ, అభివృద్ధి చెందిందంటే ప్రధానంగా అక్కడి రోడ్లనే చూస్తారు. అందులో భాగంగా రాష్ట్ర రోడ్డు రవాణ వ్యవస్థను మంచిగా చేసి ప్రజలకు మంచి రోడ్లను అందించాలనే ఉద్దేశంతో చర్యలు చేపడుతున్నందుకు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని గాంధీజీ గారు చెప్పిన విధానాన్ని పాటిస్తు, ప్రతి గ్రామానికి రోడ్డు వ్యవస్థని మెరుగుపరచాలని, అభివృద్ధి పరచాలనే ఉద్ధేశంతో గాంధీజీ గారు కన్న కలలను, ఆశయాలను నేరవేర్చడానికి ముఖ్యమంత్రి గారు ఈ నిర్ణయం తీసుకోవడం దేశ చరిత్రలోనే ఇది మొట్టమొదటిని నేను భావిస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఈ నిర్ణయం తీసుకున్నందుకు తెలంగాణ ప్రజల తరఫున ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఇందులో భాగంగా ప్రతి గ్రామానికి మంచి రోడ్డు, ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు లేన్ల రహదారులను, ప్రతి జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధానికి నాలుగు లేన్ల రోడ్లను నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా? ఈ రహదారుల నిర్మాణం ఏ దశలో ఉంది. ఈ రహదారుల నిర్మాణానికి ఎంత మొత్తం ఖర్చు చేస్తున్నారనే వివరాలను తెలియజేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. గతంలో రోడ్ల కోసం రెండు కోట్ల రూపాయలను మంజూరు చేయించుకోవడం కోసం సంవత్సరం మొత్తం తిరిగినప్పటికీ కూడా మంజూరు కాకపోయేవని నేను వినడం జరిగింది. కానీ, ఈ రోజు మంత్రి గారి దగ్గరికి వెళ్లి రోడ్ల అభివృద్ధికి నిధులు కావాలని అడిగిన వెంటనే ఎస్టిమేట్ చేయించి రోడ్డు రవాణ వ్యవస్థని పటిష్టపరుస్తున్నందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: అధ్యక్షా, వివరాలన్నింటిని అనుబంధం – ఎ, బి లలో పొందుపరిచి, సభా సమక్షంలో ఉంచాము. మండలం నుంచి జిల్లా ప్రధాన కార్యస్థానాలకు 1883 కిలోమీటర్లకు గాను రూ.2504 కోట్లు వ్యయాన్ని చేస్తున్నాము. ప్రణాళిక పనుల విస్తరణలో భాగంగా 3677 కిలోమీటర్లకు రూ.5364 కోట్లతో చేపటడ్డం అయింది. నాబార్డు నుంచి 428 కిలోమీటర్లకు 386 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగింది. సిఆర్ఎఫ్ ద్వారా రూ. 615 కోట్ల నిధులతో 695 కిలోమీటర్లకు పనులు జరుగుతున్నాయి. ప్రణాళిక, నాబార్డు 425 కింద వంతెనల నిర్మాణం కోసం రూ.1945 కోట్లతో చేపట్టడమయింది. పునరుద్ధరణ లో భాగంగా 5427 కిలోమీటర్లకు 1588 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయి. 1211ం కిలోమీటర్లు, 425 వంతెనలకు నిధులను స్యాంక్షన్ చేసి పనులను చేపట్టాము. ఇది మూడు సంవత్సరాల ప్రోగ్రామ్.12402 కోట్ల రూపాయలతో ఈ పనులను పూర్తి చేస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల్) : అధ్యక్షా, రోడ్ల నిర్మాణాన్ని పెద్దఎత్తున చేపడుతున్నామని మంత్రి గారు తెలియజేసిందుకు సంతోషం. మా జిల్లాలో ఆగస్టులో క్రిష్ణా పుష్కరాలు

నిర్వహించబోతున్నారు. ఇంత వరకూ కూడా దీనిపై ఏ విధమైన చర్య తీసుకోలేదు. నిన్న దీనిపై ప్రశ్న ఉన్నది. కానీ ఆ ప్రశ్న చర్చకు రాలేదు. పుష్కరాల సందర్భంగా రోడ్ల విస్తరణ, రోడ్లవైడెనింగ్, రిపేర్స్, విషయంలో పెద్ద ఎత్తున మహబూబ్‌నగర్ జిల్లాకు నిధులు కేటాయించాలని కోరుతున్నాను. గతంలో నేను మంత్రి గారిని కోరడంతోబాటుగా మంత్రి గారికి వ్రాత పూర్వకంగా లేఖ ఇవ్వడం జరిగింది. మా నియోజక వర్గం నుంచే క్రిష్ణానది ప్రారంభం అవుతుంది. అక్కడకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉంటుంది. నేషనల్ హైవే నుంచి గద్వాల టౌన్ వరకు ఇంతవరకు ఆరు కిలోమీటర్ల రోడ్డుని ఫోర్‌లైన్‌గా విస్తరించడం జరిగింది. మిగిలిన రోడ్డును పుష్కరాల సందర్భంగా టేక్‌అప్ చేయాలని మంత్రి గారిని కోరడం జరిగింది. ఈ విషయంపై పనులు ఎంత వరకు వచ్చాయో, తెలపాలని మంత్రి గారిని కోరుతున్నాను. టౌన్ నుంచి క్రిష్ణా నది తీరానికి సగం వరకు ఫోర్‌లైన్ రోడ్డు వేశారు. మిగిలిన ఆరు కిలోమీటర్ల రోడ్డు విస్తరణ గురించి టేక్ అప్ చేయాలని కోరుతున్నాను. గుర్రంగడ్డ అనే ఐల్యాండ్‌కు సంబంధించిన గతసారి కూడా కోరడం జరిగింది. గతంలో దాని ఎస్టిమేషన్ ను ఇవ్వడం జరిగింది. ఇరిగేషన్ నుండి అన్ని ట్రాన్స్‌ఫర్ చేసి, బ్రిడ్జీలను, రోడ్లన్నింటిని ఆర్ అండ్ బి ద్వారా చేస్తున్నామని తెలిపారు. గుర్రం గడ్డ బ్రిడ్జిని ఎప్పటి లోపు పూర్తి చేస్తారు. ఆ ప్రాజెక్టు పనులు ఎంత వరకూ వచ్చాయనే విషయాలను తెలపాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: అధ్యక్షా, పుష్కరాల కోసం రూ.398 కోట్లను నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు స్యాంక్షన్ చేశాము. టెండర్లను కూడా ఎమర్జెన్సీగా పిలిచి, పుష్కరాల సమయానికి కన్నా ఒక నెల రోజుల ముందుగానే ఈ పనులను పూర్తి చేయాలని ఆదేశాలను ఇచ్చాము. టెండర్లను కూడా పిలవడం జరిగింది. సుమారు రూ.198 కోట్ల రూపాయలు మహబూబ్‌నగర్, రూ.200 కోట్ల రూపాయలు నల్లగొండ జిల్లాకు ఉన్నాయి. కృష్ణా నదికి పోవాల్సిన ప్రధానమైన రహదారులను వెడల్పు చేయడంతోబాటుగా ఉన్న రహదారులను పటిష్టం చేయమని చెప్పాము. జిల్లా కలెక్టర్లు ఇచ్చిన ప్రపోజల్స్ అన్నింటిని కూడా తూ.చ. తప్పకుండా స్యాంక్షన్ చేయడం, ఆ విధంగా పనులు చేయడం జరుగుతోందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యురాలు పుష్కరాల గురించి అడిగిన వివరాలను నా వద్ద లేనందున వెంటనే పంపించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## నిజామాబాద్ జిల్లాలో ఆసుపత్రుల స్థాయి పెంపు

ప్రశ్న నెం.32 (1743)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ) – గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) నిజామాబాదు జిల్లాలోని ప్రస్తుతమున్న ఆసుపత్రులు, ప్రత్యేకించి బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్, భీమ్‌గల్ మండల ప్రధాన కార్యస్థానాలలోని ఆసుపత్రుల స్థాయిని పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి;

ఇ) ఎప్పటిలోగా సదరు ప్రతిపాదనను అమలు చేయడమవుతుంది?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా.సి. లక్ష్మారెడ్డి): అ) అవునండీ.

ఆ) (i) నిజామాబాద్ జిల్లాలోని ఆసుపత్రుల స్థాయి పెంచే ప్రక్రియ కొనసాగుతున్నది.

ii) బాల్కొండ నియోజకవర్గానికి సంబంధించిన ఆసుపత్రులను పటిష్టపరిచి, స్థాయిని పెంచడానికి పరిశీలనలో ఉన్నవి.

ఇ) త్వరలోనే అమలు చేయడమవుతుంది.

**10.10 ఉ.** శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి: అధ్యక్షా, నిజామాబాద్ జిల్లా ఆసుపత్రులను మరియు బాల్కొండ నియాజక వర్గాల్లోని ఆసుపత్రులను పటిష్టం చేస్తామని మంత్రి గారు చెప్పారు. చాలా సంతోషం. కానీ ప్రత్యేకించి మా గ్రామం 5 మండలాలు 125 గ్రామాలు కలిగిన గ్రామీణ నియోజక వర్గం. అక్కడ ఇప్పటి వరకు అంటే 100 పడకలు గల పెద్ద ఆసుపత్రి లేదు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం కావాలంటే 50కిమీలు ఉన్న ఆర్మూరుకు గాని, 100కిమీలు ఉన్న నిజామాబాద్‌కు గాని వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్న సంగతి మంత్రి గారికి కూడా తెలుసు. ఇంతకు ముందు ఉద్యమంలో మా నియోజకవర్గంలోని గ్రామాలన్నీ వారు తిరిగారు. మా నియోజక వర్గంలోని మోర్తాడ్ మండలంలో 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా, భీమ్‌గల్ మండలంలో 10పడకల ఆసుపత్రిని 30పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయమని చేయమని మంత్రి గారికి ఇదివరకే విజ్ఞప్తి చేశాను. అదే విధంగా మానాల అనే మారుమూల గిరిజన ప్రాంతంలో తమ్మిరిపల్లి మండలానికి 25–30కిమీల దూరం అడవుల

గుండా వెళ్లాలి. ఆ గ్రామంలో పి.హెచ్.సి లేదు. అక్కడి గిరిజనులు విషజ్వరాలతో బాధ పడుతున్న వారికి సరైన సమయంలో సరైన వైద్యం అందక ఈ మధ్య కాలంలో చనిపోవడం కూడా జరుగింది. కాబట్టి, పాలసీలో ఏ విధంగా ఉన్నప్పటికీ ఒక స్పెషల్ కేసుగా పరిగణించి మానాలలో ఒక పి.హెచ్.సి ని ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ముచుకూరు, కిసాన్ నగర్, ఏరుగట్ల మూడు పి.హెచ్.సి.ల్లోను ఆధునికీకరణ చేయల్సిన అవసరం ఉంది. డాక్టర్ల సిబ్బందిని కూడా నియమించమని విజ్ఞప్తి చేస్తున్నాను. నా అన్ని విజ్ఞప్తుల గురించి ఏమేమి చర్యలు తీసుకున్నారు, ఒకవేళ తీసుకోకుంటే త్వరిత గతిన పేద ప్రజల ఆరోగ్యం కోసం చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి గారికి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వై. అంజయ్య యాదవ్ (షాద్‌నగర్): అధక్షా, ప్రాథమిక కేంద్రాలను ఏ ప్రాతిపదికన అప్‌గ్రేడ్ చేస్తున్నారు? మా షాద్‌నగర్‌లో కమ్యూనిటి ఆసుపత్రిలో ఎక్కువగా ఔట్ పేషెంట్ విధానం కొనసాగుతుంది. రోడ్డు ప్రమాదాలు కూడా ఇక్కడ జరుగుతాయి. కాబట్టి, షాద్‌నగర్‌లో 200 లేక 300 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తారా? ఆసుపత్రి విషయంలో చాలా ఇబ్బంది ఉంది. కాబట్టి, ఈ విషయమై మంత్రిగారు సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ రసమయి బాలకిషన్ (మానకొండూర్): అధక్షా, తెలంగాణ రాష్ట్రంలో అత్యంత అవసరమైన గ్రామీణ వైద్యాన్ని మెరుగు పరచాలనే ఉద్దేశంతో, ఈ విషయాన్ని ముఖ్య అంశంగా గౌరవ ముఖ్యమంత్రి గారు భావించి గతంలో ప్రతి మండల కేంద్రాలలో నియోజక వర్గ స్థాయిలో 30పడకల ఆసుపత్రిని 100పడకల ఆసుపత్రిగా మారుస్తామని గతంలో చెప్పారు. కరీంనగర్ జిల్లాలో మానుగుపల్లి నియోజకవర్గంలో కొన్ని మండల కేంద్రాలను ప్రపోజల్ చేస్తూనే లెజ్జెంకి పి.హెచ్.సి.ని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలనే ప్రపోజల్ పంపించి, స్థలం కూడా కేటాయిండం జరిగింది. మరి ఆ ఆసుపత్రిని ఎప్పటిలోగా వినియోగంలోకి తీసుకువస్తారని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతూ, గంగిపల్లి కొండపలకల గ్రామంలో సుమారు 12వేల జనాభా గల 2ప్రాంతాలు ప్రక్కప్రక్కనే ఉంటాయి. వాటికి కూడా ఒక ప్రైమరీ హెల్త్ సెంటర్ కావాలని కోరడం జరిగింది. దయచేసి వీటి మీద సమగ్రమైన సమాచారం అందిస్తే, మేము కూడా మా ప్రజలకు చెప్పి మరింత త్వరితగతిన పనులు పూర్తి చేసుకుంటామని తెలియజేస్తున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేసే విషయంలో చాలా మంది ఎమ్.ఎల్.ఏలు రిప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఆ ఆసుపత్రులు అన్నీ కూడా పటిష్టం చేసే ఆలోచనలో ఉన్నాము. అప్‌గ్రేడేషన్ అనేది గవర్నమెంటు పాలసీగా డిక్లేర్ చేసినా ముందుగా ఉన్న ఆసుపత్రులను పటిష్టం చేయాలనే ఆలోచనతో ఈ సంవత్సరం ఉన్న ఆసుపత్రులను పటిష్టం చేయడానికి, అభివృద్ధి చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. మలి దశలో తప్పకుండా గౌరవ సభ్యులు అడిగిన వాటన్నింటి స్థాయిని పెంచే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ముఖ్యంగా, సభ్యులు ప్రశాంత్ రెడ్డి గారు అన్నట్టుగా మానాల పి.హెచ్.సి అనేది వాస్తవంగా అవసరముంది. ముప్పై కిలోమీటర్ల పరిధిలో ఎక్కడా పి.హెచ్.సి లేదు కనుక ఒక స్పెషల్ కేసుగా పరిగణించే అవకాశం ఉంది. తప్పకుండా పరిశీలిస్తాము. మిగిలిన ఆసుపత్రుల్లో ఉన్న పరికరాలను ఆధునికీకరించడం, వాటి సీలోడ్స్ ఆధునీకరించడం వంటి పనులు చేపట్టి, ఆసుపత్రులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి నిర్ణయ తీసుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు అంజయ్య గారు, బాలకిషన్ గారు మరియు మిగిలిన సభ్యుల ఆలోచన కూడా అదే ఉంది. ఆసుపత్రుల అప్‌గ్రేడేషన్ చేయడం అనేది మలి దశలో తీసుకుంటాము. ప్రస్తుతం ఉన్న ఆసుపత్రులను పూర్తి స్థాయిలో పటిష్టం చేస్తాము.

## చార్మినార్ పాదచారుల బాట ప్రాజెక్టు

L.A.Q. No. 33(1733)

S/Sri: Akbaruddin Owaisi (Chandrayanagutta), Mumtaz Ahmed Khan (Yakuthpura), Mohd. Moazam Khan (Bahadurpura), Jaffar Hussain (Nampalli), Syed Ahmed Pasha Quadri (Charminar), Ahmed Bin Abudullah Balala (Malakpet) and Kausar Moinuddin (Karvan) - Will the Minister for Panchayat Raj & Municipal Administration & Urban Development be pleased to state:

a) whether it is a fact that the Government has taken up Charminar Pedestrianization Project works in Old City of Hyderabad;

b) whether it is also a fact that the lack of coordination among departments entrusted the said task has been causing an inordinate delay in the execution of the works;

c) if so, the details thereof and the present status of the said project; and

d) the budget required, funds allocated, released and spent so far for the said purpose?

MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (SRI K. TARAKA RAMA RAO):

a) Yes Sir.

b) No Sir.

c) The project consists of outer ring road with a length of 5.4 kms. (60 feet) and, inner ring road of 2.3 km length (40 feet), Cobble pavement on all the 4 roads leading to Charminar. Inner and outer ring roads are almost completed. Cobble stone work on Laad Bazar road is pending as the shop keepers of the area are not permitting to take up the balance work. However, the Greater Hyderabad Municipal Corporation is pursuing with the shop keepers to complete the balance work.

d) The necessary administrative sanction of Rs.3510.00 lakhs has been accorded for Charminar Pedestrianization Project. The Government of India and State share is Rs.1755-00 lakhs and G.H.M.C's share is 1755-00 lakhs. The expenditure incurred so far is Rs.3050-00 lakhs. For carrying out the balance works sufficient funds are available.

جناب سید احمد پاشاہ قادری (Janab Syed Ahmed Pasha Quadri): جناب اسپیکر صاحب! چارمینار پیدل راہرو منصوبہ کے تحت جن کاموں کا آغاز ہوا تھا، انتہائی افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ اس کی تکمیل میں بے انتہا تاخیر ہو رہی ہے۔ سب حکومتیں منصوبے بناتے ہیں لیکن عمل آوری میں تاخیر ہوتی ہے، خصوصاً اپنے شہر میں جو بھی کام ہوتا ہے اس میں غیر معمولی دیر کرکے عوام کو تکالیف میں پہنچاتے ہیں۔ اس پراجیکٹ کے تحت جن جگہوں پر پتھر بچھائے گئے، سب سے پہلے تو اس کا catalogue بتایا گیا، چارمینار کے چاروں طرف خوبصورت فکر کے بہترین اسٹون بچھانے کے لئے بتائے گئے ہیں لیکن اب spot پر جا کر دیکھیں تو گلزار حوض سے چارمینار تک ایک سائڈ پر جو فلورنگ ہوئی ہے اس کو آج آٹھ یا نو سال ہو گئے، ایک سائڈ پر کام کرکے ایک سائڈ پر چھوڑ دئے، کام ادھورا ہے، پتہ نہیں وہ کس وجہ سے چھوڑ دئے، کیا مشکلات ہیں، متعلقہ عہدیداروں سے ہم پوچھتے ہیں تو کوئی جواب نہیں آتا۔ سردار محل کی روڈ پر جو اسٹون بچھائے وہ complete کئے، پرسوں لاڈ بازار میں بچھانے کے لئے آئے، چونکہ وہاں لاڈ بازار میں ایک بہت بڑا مسئلہ یہ ہے کہ جو دکانات ہیں، ان کو جانے کے لئے سب وے یا کوئی روڈ نہیں ہے۔ اس سے پہلے بلدیہ کے آفیسروں کے ساتھ ہمارے فلور لیڈر اکبرالدین اویسی صاحب پورا دورہ کرکے بتائے کہ دائیں اور بائیں جانب توسیع کرکے راستے نکالو اور road widening مکمل ہونے کے بعد یہاں کا کام شروع کرو، لیکن آج آٹھ سال ہوئے اس کا کچھ بھی نہیں ہوا تو میں یہ پوچھنا چاہتا ہوں کہ اس کام کا period کیا ہے، کتنی مدت میں یہ کام مکمل ہوگا، کب ہوگا، کس طریقے سے ہوگا، یہ منسٹر صاحب جواب دیں۔ سابقہ کسی حکومت نے اس کام میں سنجیدگی کا مظاہرہ نہیں کیا، میں چاہوں گا آپ کہ اس کام کو سنجیدگی سے لیجئے اور جلد سے جلد اس کی تکمیل کیجئے اور اس کا agreement کیا ہے، کتنی مدت میں کون کر رہے ہیں، کیا ہے، اس کی تفصیلات بھی ایوان میں پیش کرنا چاہئے۔ شکریہ

جناب ممتاز احمد خاں (Janab Mumtaz Ahmed Khan): جناب اسپیکر صاحب! میں آپ کے ذریعہ متعلقہ منسٹر صاحب سے پوچھنا چاہتا ہوں، جیسا کہ ابھی ہمارے معزز رکن نے کہا کہ Charminar Pedestrian Project کافی عرصہ سے مکمل نہیں ہوا، جیسا کہ ابھی کہا کہ ہم کو پراجیکٹ کی جو تفصیلات بتائی گئی تھیں، surrounding کی جو widening ہے، کتنی widening ہوئی اور کون کون سے properties کو widening کے اندر لینا ہے، وہاں پر جو فلورنگ کی گئی، وہ پیدل زون کے لئے کی گئی، لیکن آج وہاں پر ٹرافک برابر چل رہی ہے، اس فلورنگ سے گاڑیوں کو کافی نقصان ہو رہا ہے، چلنے میں کافی تکلیف ہو رہی ہے، اور چارمینار سے گلزار حوض تک اور مدینہ بلڈنگ تک جو پلرس لگائیں گئے تھے تقریباً 100% pillars پھر دوبارہ توڑ دئے گئے۔ اس کی وجہ کیا ہے؟ اس میں حکومت کا کافی نقصان ہو رہا ہے۔ میری آپ کے ذریعہ حکومت سے یہ گزارش ہے کہ Charminar Pedestrian Project کو جلد سے جلد مکمل کیا جائے۔ آج پراجیکٹ سے عوام کو سہولت ہونا چاہئے لیکن عوام کو تکلیف ہو رہی ہے۔ اگر اس پراجیکٹ کی تکمیل ہو جائے تو وہاں کی economy بھی ٹھیک ہوگی اور وہاں پر غریبوں کو فائدہ پہنچے گا۔ میری حکومت سے گزارش ہے کہ کم از کم concerned Minister ہمارے ساتھ اس علاقہ کا دورہ کریں تا کہ ہم تمام تفصیل آپ کے سامنے رکھ سکیں اور آپ کو بھی حقائق معلوم ہوں۔ میری آپ سے گزارش ہے کہ اس پراجیکٹ کو جلد سے جلد مکمل کیا جائے۔

10.20 ఉ.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, the Hon'ble Minister saheb has given reply to the questions raised by us. In question (b) we have asked "Whether it is also a fact that the lack of coordination among departments entrusted the said task has been causing an inordinate delay in the execution of the works;" For that the Hon'ble Minister has given reply saying that "No Sir."

I would like to bring to your kind notice that this Charminar Pedestrianization Project was started in the year 1993. After 1993, it was handed over to the Government Department during the year 2000. Again, in the year 2001 the works were handed over to the Tourism Department. First it was intended to be taken up by the Quli Qutubshah Urban Development Authority and it is yet to be completed. If I am wrong, I may be corrected. I would say that the reply given by the Hon'ble Minister is not right. Even though the project was started in the year 1993, there is inordinate delay in completion of the project.

Secondly, under Charminar Pedestrianization Project cleaning of arches has been taken up right from Pattargatti to Charminar. I would like to know from the Hon'ble Minister as to how much money has been spent on cleaning of arches and reviving the old heritage of Pattargatti. I would also like to know from the Hon'ble Minister as to how much money has been spent for the name boards of the shops. Under this Pedestrianization Project, the Government has given specific instructions given to all the shop-keepers to have their name boards

in a particular size. Now, what is happening is that the Government has spent crores of rupees and every shop-keeper is erecting their name boards covering the arches. Don't we have authority to monitor this? I would like to bring another important issue to the notice of the Government is that it is the economic zone of old city. We want this Pedestrianization Project and at the same time we want this area to look very good.

In this connection, I would like to recall that the Hon'ble Chief Minister is having very good vision, who said in a meeting that Akbar Saheb, the Government is very keen to make the Pattargatti stretch like an Istambul in Turkey. Let us not forget the fact that it is an economic zone of old city. I would like the Hon'ble Minister to carry out a survey to know as to how many hawkers and dabbawaalas are eking out their livelihood and we need to accommodate them elsewhere. In this connection, I would like to request the Government to construct another bridge over Moosi River exactly opposite to Saalarjung Museum as we have already at Nayapool where some of them could be rehabilitated so that their livelihood is not disturbed.

Under this Pedestrianization Project, we are supposed to have a parking lot. We had been demanding for creation of a parking lot for the past 15 years but nothing has happened so far. I would like to know from the Hon'ble Minister as to when the work is going to start for the Parking lot.

کب آغاز ہوگا اس کام کا؟ آج تک parking lot کا کام نہیں ہوا صاحب۔

Every day hundreds of tourists are visiting this place but there is no place for them to park their vehicles.

اور Pedestrianization جب ہو جائے گا تو پوروں کے livelihood چلے جائیں گے۔

We do not want any shop owner to lose his business and livelihood.

ہمیں دیکھنا چاہئے کہ ان کے کاروبار متاثر نہ ہوں۔ چھوٹے بیاٹری کی بسیں لے کر آنا چاہئے۔

If we are not going to wake up, we are going to lose this historical monument. Sir, because of vehicular pollution the monument is getting weak.

ایسا نہ ہو کہ چارمینار گر جائے ایک دن۔ تو اس کے لئے میں آخر میں چاہتا ہوں کہ۔۔۔

Through you, I would request the Hon'ble Minister Saheb that …

بہت سے issues ہیں، روزگار ہے مسئلہ ہے وہاں پر پارکنگ کا ہے، جو دکان والے ہیں ان کا ہے، میں منسٹر صاحب سے کہوں گا کہ ہمارے ساتھ ایک میٹنگ کیجئے اور وہاں کے جو دکان والے ہیں، business والے ہیں ان کو بھی بلا کر میٹنگ کیجئے ذرا ٹنک کے لوگوں کو بلا کر میٹنگ کیجئے، outer ring road کا جواب آتا ہے اپنے reply میں منسٹر صاحب نے کہا کہ لاڑ بازار کے دکان والے یہاں پر روڈ ڈالنے نہیں دے رہے ہیں۔ صاحب!۔۔۔

This is wrong. They are not opposing.

لاڑ بازار کے پاس دو روڈس نکالنی تھیں، وہ روڈس نہیں نکالے صاحب۔

The Government has not completed the roads of Laad Bazar and that is why the shop owners are raising objection. I would like to request the Hon'ble Minister to please call for a meeting of Members of Legislative Assembly in the first phase. In the second phase, the Government may also call for a meeting of shop owners of Pattargatti so that we can take everybody into confidence and complete the Pedestrianization Project successfully at the earliest.

SRI K. TARAKA RAMA RAO: Speaker Sir, I fully understand and appreciate the concerns expressed by the Hon'ble Members. I would definitely put it on record and admit that certainly there has been delay in completion of Pedestrianization Project. Apart from that there is lack of coordination to some extent.

At the same time, I would like to inform the Hon'ble Member Sri Pasha Quadri Saheb that 50% of the work at Gulzaar House has been done but the Government could not complete the rest of the work due to the court order.

پہلے 50% آپ ختم کرو، باقی کا 50% پھر سے شروع کرو، تو اس واسطے باقی کا 50% جو اب تک شروع نہیں ہوا جلد سے جلد وہ شروع کر دیں گے قادری صاحب۔

We are committed to complete this very, very important project.

چارمینار جو ہے صاحب، وہ حیدرآباد کی شان ہے، تو ضرور اس کو محفوظ رکھنا ہم سب کی ذمہ داری ہے۔

We are committed in ensuring that this important project is completed very soon. At the same time, there is a need to construct two more loop-roads at Laad Bazar for that we need to elicit the cooperation of elected public representatives like; Hon'ble Legislators and Corporators. Definitely, I will hold the meeting as requested by the Hon'ble Member and if the Members are willing I will personally visit the site. Let us go together and inspect the site together.

اور وہاں جتنے بھی لوگ ہیں، ان کی بھی مدد کے ساتھ، ان کو بھی confidence میں لیتے ہوئے پراجیکٹ کو جلد سے جلد جیسا کہ آپ نے کہا، اس کو complete کرنے کی کوشش کریں گے صاحب۔

Janab Akbaruddin Owaisi Saheb has said that this Pedestrianization Project was started in the year 1993. The concept was thought of in the year 1993 but in reality it was started in the year 2007 with the funds of J.N.N.U.R.M. Akbaruddin Saheb has also said that there are no toilets for the tourists. I will personally pay a visit to the site and if there are really no toilets, the Government will immediately deploy the ready-made toilets at the location. It will be definitely looked into. The Government is spending an amount of Rs.50-00 lakhs for cleaning of arches at Pattargatti and the Government is also spending an amount of Rs.20-00 lakhs for the name boards. Obviously, the cooperation of the shop-keepers is essential in completion of the project.

جناب اکبر الدین اویسی (Janab Akbaruddin Owaisi): صاحب! پیسے خرچ ہو چکے ہیں لیکن عہدیدار اس کو monitor نہیں کر رہے ہیں۔ کمانیں صاف ہونے کے بعد لوگ ان کو پھر خراب کر رہے ہیں۔

جناب کے۔ تارک راما راؤ (Janab K.Taraka Rama Rao): صاحب! ہاں، پیسے خرچ کئے جا چکے ہیں۔ ہم لوگ خود وہاں جا کر دیکھیں گے اور ان کا بھی co-operation پوری طرح سے seek کریں گے۔

It is very important to all of us.

10.30 ఉ. We will definitely ensure that this goes in a smother way. Yes, he is absolutely right. Even when I reviewed with our Officers

میں نے بھی ان سے یہی پوچھا کہ لوگ کہاں پارکنگ کریں گے؟ کیونکہ inner ring road بنا رہے اور outer ring road 90% ہو گیا لیکن لوگ پارکنگ کہاں کریں گے اور کیسے جو چار روڈ ہیں وہاں پر، لاڈ بازار، شاہ علی بنڈہ روڈ اور چار کمان روڈ پر لوگ کہاں گھومیں گے اور کہاں پارک کریں گے؟ صاحب GHMC ایک نئے طرح سے سوچ رہی ہے۔ خانگی لوگوں کو بھی ہم لوگ ایک موقع دے رہے ہیں جس کے تحت ہم کہہ رہے ہیں کہ آپ کو Transferable Development Rights دیں گے۔ Business enterprise کوئی shopping complex بنانا چاہتی ہے، اور اس میں سے تھوڑی جگہ parking space کو جی ایچ ایم سی کو بھی دیں گے تو ان کو additional FSI, TDR (Transferable Development Rights) دینے کے بارے میں بھی ہم سوچ رہے ہیں، اور دوسری بات یہ ہے صاحب کہ---

We are also exploring other locations within the area. In fact, in Outer Ring Road, there is a two acre lot which needs to be handed over. There was an agreement that was entered. We will ensure that the agreement is also honoured. We will ensure that MLP also starts and we will announce the details. In fact, we will call the contractor who actually entered into an agreement with the GHMC, on the day we visit, so that we can actually talk to that gentleman and close that issue also.

Sir, also with respect to hawkers and street venders, it is a genuine concern. It is an economic zone. We have to take care of these people before we actually ask them to move out or move away and unless that happens we will not get full cooperation. As you are also aware the State Government has already passed a Street Vendors Act in the previous Session. So, we are more than happy to sit with the hawkers and more than happy to create hawkers zones like in the case of Sultan Bazaar where we have actually discussed with them and we are creating a wonderful hawkers zone. So we have no problem in creating more hawkers zone.

Last point that was mentioned is to ensure that pollution does not affect the historical monument of Charminar. Sir, we are thinking in the same lines. We are thinking of battery operated vehicles both smaller vehicles and also battery operated mini buses. We are actively considering it.

With regard to overall time frame to complete this project, I would say that with your active cooperation and with the active cooperation of the shops and establishments there, we hope to complete this project and open it to public in less than 4-5 months. We are committed to this, provided we get absolute co-operation from all the quarters. We will complete the project and hand it over in 4-5 months. Thank you Sir.

SRI AKBARUDDIN OWAISI: I request that the Hon'ble Minister can call for a meeting.

صاحب! میں آپ سے گزارش کروں گا کہ اسی اسمبلی سیشن میں یہیں پر چار، آٹھ دن میں ایک میٹنگ بلا لئے تو ہم سب رہتے یہاں پر۔ آدھا گھنٹہ اگر آپ دے دیئے تو اس پر کافی discussion ہو کر کام آگے بڑھ سکتا۔

SRI K.TARAKA RAMA RAO: We have no problem. We are open to the suggestion. We will do it within a week.

اسی اسمبلی سیشن میں within a week ایک میٹنگ کر لیں گے۔ شکریہ۔

## మిషన్ భగీరథ

ప్రశ్న నెం.34 (1380)

సర్వశ్రీ గాదరి కిషోర్‌కుమార్ (తుంగతుర్తి), పుట్టా మధుకర్(మంథని), ఆశన్న గారి జీవన్‌రెడ్డి (ఆర్మూర్), చల్లా ధర్మారెడ్డి (పరకాల), శ్రీమతి అజ్మీరా రేఖ (ఖానాపూర్), శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం), డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్) – గౌరవనీయులైన పంచాయతీరాజ్‌శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసేందుకు ఉద్దేశించిన మిషన్ భగీరథ పథకం పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి;

ఆ) మొదటి దశలో ఏ నియోజకవర్గాలలో నీటి కనెక్షన్లను సమకూర్చడమవుతుంది;

ఇ) రాష్ట్రంలో నియోజకవర్గాలన్నింటిలో గల గ్రామాలన్నింటికి ఈ పథకం క్రింద ఎప్పటిలోగా నీటి కనెక్షన్లను సమకూర్చడమవుతుంది?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి(కె.తారకరామారావు): అ) మొదటి దశ పనులుగా నీటిని తీసుకునే నిర్మాణాలు, అనుబంధ పనులు ప్రారంభమై, మంచి పురోగతిలో ఉన్నాయి. ప్రథమ, ద్వితీయ పైపులైన్లకు, కట్టడాలను నిర్మించేందుకు రెండవ దశ పనులను కూడా ప్రారంభించడమయింది. హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్ గోదావరి పైపులైను ద్వారా నికరమైన నీటి సరఫరాపై ఆధారపడి రూపొందించిన (4) ప్యాకేజీలలో పనులు చురుకుగా కొనసాగుతున్నాయి.

ఆ ) మొదటి దశలో, మేడ్చల్, రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్‌లోని భాగం, గజ్వేల్, దుబ్బాక, మెదక్ జిల్లాలోని సిద్ధిపేట, భువనగిరి, ఆలేరు, నకిరేకల్‌లోని భాగం, నల్గొండ జిల్లా తుంగతుర్తిలోని భాగం, జనగం స్టేషన్ ఘన్‌పూర్‌లోని భాగం, పాలకుర్తిలోని భాగం, వరంగల్లు జిల్లా, తుంగతుర్తిలోని భాగాలకు నీటి కనెక్షన్లను సమకూర్చాలని ప్రతిపాదించడమయింది.

ఇ) 2018 చివరి నాటికి 99 నియోజకవర్గాలలోని 24224 జనవాసాలను (ఓఆర్ఆర్ ఆవల) వర్తింపు చేయాలని ప్రతిపాదించడమయింది.

శ్రీ పుట్టా మధుకర్ః అధ్యక్షా, ముందుగా ఈ పథకాన్ని ప్రకటించినందుకు ముఖ్యమంత్రిగారికి, తెలంగాణ అడబిడ్డల పక్షాన హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ పథకానికి మంత్రిగా కంప్యూటర్ లాంటి కెటిఆర్‌ను పెట్టినందుకు ముఖ్యమంత్రి గారికి అభినందనలను తెలియజేస్తున్నాను. ఈ పథకం ప్రకటనల దశలోనే దేశమంతా కూడా ప్రశంసలు అందుకున్నది. ఈ పథకాన్ని పూర్తి చేసి ముఖ్యమంత్రిగారు మంత్రిగారు ప్రపంచ దేశాలలోనే ఈ పథకానికి పేరు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. గ్రామాలలో, మండలాల్లో మా నియోజకవర్గ స్థాయిలల్లో ఏఏ దశలో ఎప్పుడెప్పుడు ఈ పథకాన్ని పూర్తి చేస్తారో మంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను. అంతేకాకుండా కొంత భాగం ఈ పథకం మా నియోజక వర్గంలో ప్రారంభమైంది. కానీ, మాకు వాటి గురించి ఎటువంటి సమాచారం తెలియడం లేదు. మాకు కూడా వీటిలో భాగస్వామ్యం ఉంటే బాగుంటుందని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే గ్రామాలలో ఎంఎల్ఏలుగా, జెడ్‌పిటిసిలుగా వాటి బాగోగులు మేమే చూసుకుంటాము. కనుక మాకు కూడా వీటి గురించి సమాచారం తెలిస్తే బాగుంటుందని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎ.జీవన్ రెడ్డిః నింగి నుంచి గంగను నేలకు తెచ్చినది భగీరథుడు అయితే, అలాంటి కాలువ నుండి కాళ్ల క్రిందకి నీళ్లు తెచ్చి యావత్తు తెలంగాణ ప్రజలకు మంచి నీళ్లు ఇస్తామని సంకల్పించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజు ప్రతి ఇంటికి నల్లా ద్వారా నీళ్లు మేము ఇస్తాము. ఒకవేళ నీళ్లు ఇవ్వకపోతే ఓట్లు అడగము అన్నది ఒక్క ముఖ్యమంత్రి కెసిఆర్ గారు మాత్రమే. అలాగే ఏఏ నియోజవర్గాలల్లో ఈ మంచి నీళ్లను ఎప్పటి వరకు ఇస్తారు. నా నియోజక వర్గంలోనే మొట్టమొదటగా వాటర్ గ్రిడ్ పథకం ప్రారంభమైనది కాబట్టి, నా నియోకవర్గంలో ఎప్పటిలోగా ఈ పనులు ముగుస్తాయని గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. అలాగే దేశ వ్యాప్తంగా ఇలాంటి పథకం ఎక్కడన్నా అమలులో ఉందా అన్న విషయానికి మంత్రి గారిని సమాధానం ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ చల్లా ధర్మారెడ్డిః ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ఒక బృహత్తరమైనటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

ఇరుప్రక్కల జీవనదులు పారుతున్నా, తెలంగాణ పొడి గడ్డను ఆంధ్రపాలకుల ఏడుపు వల్ల చుక్క నీటి బొట్టు కూడా ఈ గడ్డ నోచుకోలేదు. తెలంగాణలో నీటి ఒత్తిడి దాడులు తప్ప నీటి గలగలలు వినిపించలేదు. తరతరాలుగా ఎండమావిగా నోరు ఊరిస్తున్న ఈ దండగ మాలిన పాలన ఇక వద్దంటూ, ఉరిమిన ఉద్యమం విజయ కేతనమును ఎగురవేసి స్వేచ్ఛా వాయువును పీల్చిన తెలంగాణ రాష్ట్రాన్ని ముందు జలాభిషేకంతో తరలించేలా చేయడమే తారకమంత్రమని గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు నమ్మి ఈ రోజు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ రోజు దేశ వ్యాప్తంగా భూగర్భజల వనరుల నుంచే ఎక్కువగా నీళ్లు తాగుతున్నాము. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో సిపిడబ్ల్యూ స్కీమ్ పెట్టి టెండర్లకే పరిమితం అయ్యారు. అప్పటి మంత్రులు ఏమీ చేశారో అందరికి తెలుసు.

మిస్టర్ స్పీకర్: ధర్మారెడ్డిగారు, సూటిగా ప్రశ్నను అడగండి?

శ్రీ చల్లా ధర్మారెడ్డి: యావత్ తెలంగాణ రాష్ట్రంలో అందరికి మంచినీళ్లు నల్లా ద్వారా అందించినందుకు తెలంగాణ ఆడబిడ్డల కష్టాలను తీర్చినందుకు తెలంగాణ ఆడబిడ్డల తరపున ముఖ్యమంత్రి గారికి శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**10.40 ఉ.** ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు మిషన్ భగీరథ ద్వారా రూ.40,000 కోట్ల రూపాయలతో కృష్ణా గోదావరి నీళ్లను మళ్లించే కార్మక్రమం చేపట్టారు. మన ముఖ్యమంత్రి గారు ఇంతటి సాహసోపేతమైన నిర్ణయం తీసుకొన్నందుకు దాన్ని అభినందించడం పోయి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో తెలంగాణలో ప్రతి ఇంటికి నీళ్లు ఇస్తామని వారు ధైర్యంగా చెప్పారు.

శ్రీమతి అజ్మీరా రేఖ: నమస్కారం, మొట్టమొదటిసారిగా గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే, ఒక బిందె నీళ్ల కోసం మహిళలు మూడు కిలో మీటర్లు వెళ్లే వారు. ఈ రోజు ఇంత మంచి కార్యక్రమాలు చేస్తూ, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీళ్లు అందించే కార్యక్రమాలు చేయడం చాలా అదృష్టంగా బావిస్తున్నాం. ఎన్నో ప్రభుత్వాలు వచ్చి వెళ్లి పోయాయి కాని మహిళల గురించి ఎవరూ పట్టించుకోలేదు అధ్యక్షా. ఇలాగే ఫస్ట్ ఫేజ్‌లో ఆదిలాబాద్‌కు కూడా ఈ కార్యక్రమం పెడితే బాగుంటుందని కోరుకుంటూ, అది ఎప్పటివరకు పూర్తవుతుందని నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, మిషన్ భగీరథ కార్యక్రమం మంచి కార్యక్రమమని అభినందిస్తున్నాను. నా నియోజక వర్గమైనటువంటి భద్రాచలంలోని గోదావరి నదిపై హుసూరు వద్ద వాదేడు, వంకాపురం రెండు మండలాలు కలిపి ఒక ప్రాజెక్టు పెట్టారు. కానీ ఎటువంటి పురోగతి లేదు. చాలా వెనుకబడిన గ్రామాలకు వెళ్లాలంటే మూడు, నాలుగు రోజులు పట్టే పరిస్థితి ఉంది. రెండవ ప్రాజెక్టు, పర్ణశాల దగ్గర దుమ్ముగూడెం, చర్ల రెండు మండలాలను కలిపి పెట్టారు. అది కూడా పురోగతి లేదు. మూడవ ప్రాజెక్టు మా నియోజక వర్గం భద్రాచలంలో ఉంది. అది మిషన్ భగీరథలో లేదు. 70,000 జనాభా ఉన్న భద్రాచలం పట్నంలో మంచినీళ్లకు చాలా ఇబ్బందిగా ఉంది. భద్రాచలం ఒక పుణ్యక్షేత్రం, గోదావరి నది దీని పక్కనే ఉన్నది. దేశదేశాల నుంచి వచ్చే పర్యాటకులు భక్తులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ఇది మిషన్ భగీరథలో కవర్ కాలేదు. ఇప్పుడు పబ్లిక్ హెల్త్ మాత్రమే చూస్తోంది. ఈ మూడు విషయాలలో స్పష్టత ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డాక్టర్ కె.లక్ష్మణ్: అధ్యక్షా, మిషన్ భగీరథ ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంగా ప్రభుత్వం భావిస్తోంది. ఈ పథకాన్ని 2018వ సంవత్సరం నాటికి పూర్తి చేసి 99 నియోజక వర్గాల్లో, 24,224 జనావాసాలకు దీన్ని వర్తింప చేస్తామని మంత్రి గారు సమాధానంలో చెప్పడం జరిగింది. మిషన్ భగీరథ పూర్తి చేయడానికి కావాల్సిన వ్యయం ఎంతనేది ఈ పాటికి ప్రభుత్వం నిర్ధారించినట్లయితే, ఈ వ్యయాన్ని ఏ విధంగా వెచ్చించాలని ప్రభుత్వం యోచన చేస్తోంది. ఆర్థిక మంత్రి గారు నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎక్కడ కూడా ఒక్క రూపాయన్నా మిషన్ భగీరథ కోసం కేటాయించినట్టుగా దాఖలాలు లేవు. అదే నిజం అయితే ఇతర సంస్థల ద్వారా అప్పులు సేకరించి పూర్తి చేసేటువంటి పరిస్థితే ఉంటే ఈ పాటికి ఏ సంస్థలైనా లోను ఇవ్వడానికి ముందుకు వచ్చాయా? ఏమేరకు లోన్స్ ఇవ్వడానికి ఆ సంస్థలు ఒప్పుకున్నాయి అనే విషయం తెలియజేయాలి. Mission Bhageeratha is not an income generating programme. కాబట్టి దీని రీపేమెంట్ అనే అంశం వచ్చినప్పుడు, వినియోగం ద్వారా డబ్బు వసూలు చేసే పరిస్థితి లేదు కాబట్టి, రీపేమెంట్ బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందా? లోన్ ద్వారా మొత్తం ఈ కార్యక్రమం పూర్తి చేయాలనే ఉద్దేశ్యం ఏమన్నా ఉన్నదా? మంత్రి గారు దీన్ని స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. దీని నిర్వహణా వ్యయం గురించి కూడా చెప్పాల్సిన బాధ్యత ఉందని తెలియజేస్తున్నాను. ఇప్పటివరకు ఎంత ఖర్చు పెట్టారు? దాదాపుగా రూ.40,000 కోట్ల వరకు ఖర్చు అవుతుందని చెప్పే ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఈ బడ్జెట్‌లో చూపించలేదు. ఇది ఇన్‌కం జనరేటడ్ పథకం కాదు కాబట్టి, పూర్తిగా లోన్ ఆధారితంగా దీన్ని చేపడితే ఏ రకంగా దీని రీపేమెంట్ చేస్తారో, ప్రభుత్వం స్పష్టం చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.తారక రామారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా మంది మాట్లాడుతూ కొన్ని విలువైన సూచనలు చేశారు. గౌరవ సభ్యులు పుట్టా మధు గారు సూచించినట్లుగా, గౌరవ శాసన సభ్యులకి అదే రకంగా గౌరవ శాసన మండలి సభ్యులకి, గౌరవ పార్లమెంటు సభ్యులకి, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులందరికీ కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం ఉంది. ఉండాల్సిన అవసరం కూడా ఉంది. తద్వారా ఈ కార్యక్రమం అనుకున్న వేళ అనుకున్న విధంగా సమర్థవంతంగా పూర్తి చేసే అవకాశం ఉంటుంది. ఈ సెషన్‌లోనే ప్రభుత్వం ప్రతి శాసన సభ్యుడికి, శాసన మండలి సభ్యుడికి కూడా నియోజక వర్గాల వారీగా, వారి వారి నియోజక వర్గాల్లో కవరేజ్ ఏ రకంగా ఉంటుంది, ఏ రకంగా ఎప్పటికల్లా నీళ్లు అందిస్తామనేది స్పష్టంగా బుక్‌లెట్స్ ఇవ్వబోతున్నాం. ఈ సమావేశంలో గౌరవ సభ్యులందరికి కూడా బుక్‌లెట్స్ అందజేస్తాము. దయచేసి అందరు కూడా మీ మీ డి.ఇ. లతో, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని సమావేశాలు నిర్వహించి తప్పకుండా ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా సకాలంలో పూర్తి చేసేందుకు మీ మీ సహకారాన్ని అందించాలని కోరుతున్నాను.

అదేవిధంగా గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఏ జిల్లాలో ఎప్పటివరకూ నీళ్లు ఇస్తారని అడిగారు. నియోజక వర్గాల వారీగా చెప్పడం కాకపోయినా జిల్లాల వారీగా మాత్రం చెబుతాను. ఓరల్ గా మనం రాష్ట్రవ్యాప్తంగా చూస్తే 24,224 జనావాసాలు ఉన్నాయి. అందులో భాగంగా 2016వ సంవత్సరం చివరి కల్లా 6,100 జనావాసాలకు మనం నీళ్లు అందించబోతున్నాం. అదేవిధంగా 2017–18వ సంవత్సరం చివరి కల్లా మరొక 15,872 గ్రామాలకు మంచి నీళ్లు అందించాలన్న లక్ష్యం పెట్టుకున్నాం. 2018–19వ సంవత్సరం చివరి కల్లా అంటే దాదాపు 2018వ సంవత్సరం ముగిసే సమయానికి మరొక 2,200 గ్రామాలకు మంచి నీళ్లు ఇవ్వాల్సి ఉంటుంది. వాటిని కూడా పూర్తిచేస్తాం. అంటే సింహభాగం ఈ ప్రాజెక్టు 2017వ సంవత్సరం చివరి కల్లా పూర్తయ్యే విధంగా అంటే దాదాపు 90 శాతం ప్రాజెకు పనులు 2017వ సంవత్సరం చివరి కల్లా ముగించే లక్ష్యాన్ని ప్రభుత్వం పెట్టుకుంది. మరి మొత్తంగా ఈ ప్రాజెక్టు 2018వ సంవత్సరంలోనే ఈప్రాజెక్టు పూర్తయ్యేలాగా ప్రణాళికలు రూపొందించుకున్నాము.

గౌరవ సభ్యులు సున్నం రాజయ్య గారు మా భద్రాచలం సంగతి ఏమైందని అడిగారు. ఒక భద్రాచలమే కాదు ఈ రాష్ట్రంలోని 8,770 గ్రామ పంచాయతీలు అదే రకంగా 68 Urban local bodies అన్నింట్లో కూడా ఏ ఒక్క దానిని మినహాయించకుండా అంతటా కూడా ఇంటింటికి మంచినీళ్లు ఇవ్వాలనే ఒక సంకల్పాన్ని పెట్టుకున్నాం. తప్పకుండా ఈ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి కూడా మంచి నీళ్లను నల్లా ద్వారా అందజేసే బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వానిదని చెప్పి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. (చప్పట్లు)

గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు కొన్ని ప్రశ్నలు అడిగారు. వారికి సమాధానం చెప్పే ముందు ఒక విషయాన్ని వారి దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బీరేందర్ సింగ్ గారు హైదరాబాద్‌కు వచ్చినప్పుడు స్వయంగా ఈ పథకాన్ని సమీక్షచేసారు. మేము ఢిల్లీకి వెళ్లి కేంద్రప్రభుత్వాన్ని ఒకసారి కాదు నాలుగు సార్లు నిధులు అడిగాము. ముఖ్యమంత్రి గారు స్వయంగా ప్రధాన మంత్రి గారిని అలాగే నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌ను కలిసి ఇంతటి బృహత్తరమైన ప్రాజెక్టుకు మీరు కూడా ఇతోధికంగా సహాయం చెయ్యాలి, కనీసం సగం మొత్తం అయినా మీరే భరించాలని వారిని కోరాము. వారు సానుకూలంగా స్పందించారు. కాని ఇంతవరకు మాకేమి కమిట్‌మెంట్ రాలేదు. స్వయాన కేంద్ర మంత్రి గారు ఒకసారి కాదు పలువార్లు ఈ పథకాన్ని ప్రశంసించడంతోపాటుగా ఇతర రాష్ట్రాలు కూడా ఈ పథకాన్ని స్ఫూర్తిగా తీసుకోండని చెప్పి వారు సూచించిన విషయం కూడా గౌరవ లక్ష్మణ్ గారికి నేను గుర్తు చేస్తున్నాను. దానితోపాటు కేంద్ర మంత్రి గారు ఇంకొక సూచన చేశారు. ఇంత పెద్ద ప్రాజెక్టు చేపట్టేటప్పుడు సర్ఫేస్ వాటర్ ద్వారా నీళ్లు ఇవ్వాలనుకొన్నప్పుడు సహజంగానే ఏ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో గాని కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో గాని ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఉండవు. ఒకవేళ బయటనుంచి మీరు ఏమన్నా అప్పు తేదలచుకుంటే కేంద్ర ప్రభుత్వం మీకు సహకరిస్తుంది. జైకా లాంటి సంస్థలు కాని ఇతర అంతర్జాతీయ సంస్థలు కాని మీకు సహకరించడానికి మేము కూడా సిద్ధంగా ఉన్నామన్నాయి. మీకు అప్పు కావాలంటే కేంద్ర ప్రభుత్వం తరఫున మేము మీకు సపోర్ట్‌గా ఉంటామని వారు లెటర్స్ కూడా ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా గౌరవ లక్ష్మణ్ గారు దీని వివరాలు అడిగారు. ఎంత మొత్తం ఇప్పటికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చిందని అడిగారు. ఇప్పటిదాకా మనం సాంక్షన్ చేసిన వర్క్స్ విలువ రూ.36,976.54 కోట్లు. కాని ఈ మొత్తం మరి కొంత పెరుగుతుంది కాబట్టి దాదాపుగా రూ.40,000 కోట్లు అని మేము బడ్జెట్‌లో చెప్పడం జరిగింది. కాని అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చింది ఇప్పటిదాకా రూ.36,976 కోట్ల 54 లక్షలు అధ్యక్షా.

**10.50 ఉ.** అదే రకంగా నాబార్డు, హడ్కో సంస్థల ద్వారా లోన్లు తీసుకున్నాము. ఇప్పటికే రూ.20,000కోట్ల వరకు

కమిట్‌మెంట్సున్నాయి. ఆ డబ్బుతో దాదాపుగా ఈ ప్రాజెక్టును డెబ్బై అయిదు శాతం చివరి వరకు ఉండే పేమెంట్సు ఉంటాయి. పార్షియల్ పేమెంట్సు చేస్తే వర్క్‌ను పూర్తి చేసే అవకాశం ఉంటుంది. ఎస్‌బిఐలాంటి కొన్ని సంస్థలతో కన్‌సార్టియమ్‌లో ఉన్నాము. ఖచ్చితంగా ముఖ్యమంత్రిగారు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే సందర్భంలో చెప్పారు. ఈ ప్రాజెక్టు సగం బడ్జెట్‌లో తీసుకుంటున్నాము. పోయిన బడ్జెట్‌లో రూ.4వేల కోట్లు, అంతకుముందు బడ్జెట్‌లో రూ.2వేల కోట్లు పెట్టుకున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున కౌంటర్ గ్యారంటీ కోరుతాయో, వాటికి సంబంధించి పెట్టుకున్నాము. చాలా స్పష్టతతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుంది. మీరనుకున్న విధంగా ప్రజలు కోరుకుంటున్న విధంగా రాబోయే మూడు సంవత్సరాలలో నీళ్లు ఇవ్వకపోతే ఓట్లు అడగనని ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటకు కట్టుబడి ముందుకు పోతున్నాము. ఆ కమిట్‌మెంట్‌ను పూర్తి చేస్తామని తెలియ చేస్తున్నాను.

డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్): అటు కేంద్ర ప్రభుత్వం వైపు కాని, నాబార్డు, హడ్కోలాంటి సంస్థల ద్వారా వారు ప్రయత్నాలు చేస్తున్నామని చెబుతున్నారు. సంతోషమే. పూర్తిగా మిషన్ భగీరథ ప్రాజెక్టు నిర్వహణ భారం ఎంత? ఆ నిర్వహణ భారాన్ని ప్రభుత్వం ఏ రకంగా మోస్తుంది? ప్రజల మీద భారం పడే పరిస్థితి ఉందా? మంత్రిగారు వివరిస్తే బాగుంటుంది.

శ్రీ కె. తారక రామారావు: గౌరవ సభ్యులు లక్ష్మణ్‌గారు చాలా సీనియర్ సభ్యులు వారికి తెలియంది కాదు. రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలలో కూడా వాటర్ ట్యాక్స్ ఉంది. వాటర్ ట్యాక్స్ చాలా చోట్ల కడుతున్నారు. ప్రధానమంత్రిగారి స్వంత రాష్ట్రమైన గుజరాత్ రాష్ట్రంలో గ్రామ గ్రామాన ప్రజలు నీటి పన్నులు చెల్లించడానికి మహిళా సంఘాల ఆధ్వర్యంలో పానీ సమితులను ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే దిశగా ఆలోచిస్తుంది. మన రాష్ట్రంలో మహిళా స్వయం సేవక బృందాలు చాలా సంఘటితంగా పని చేస్తున్నాయి. ఈ స్కీమ్ ద్వారా కటుంబాలకు, మహిళా శిరోమణులకు లాభం జరిగుతుంది. కాబట్టి వాటర్ కమిటీలను ప్రతి గ్రామంలో మనం కూడా ఏర్పాటు చేసి, ప్రజలను ఆ డిసిప్లీన్‌లోకి తీసుకురావాలి. వాటర్ ట్యాక్స్ అనేది గ్రామ పంచాయతీలలో, మున్సిపాలిటీలలో కడుతున్నప్పటికీ వంద శాతం కట్టడం లేదు. ప్రజలను మనం సెన్సిటైజ్‌చేసి, క్వాలిటీ సప్లై ఆఫ్ వాటర్ ఇచ్చినప్పుడు మనం పన్నులు కట్టాలనే స్ఫూర్తి వంతమైన విధానం తీసుకురావడానికి ప్రజలలో నుండి సంఘటిత శక్తిని వినియోగించడానికి వాటర్ కమిటీల గురించి ఆలోచించి ఏర్పాటు చేస్తాము. ఈ రోజు ఈ ప్రభుత్వం ఉండవచ్చు, రేపు ఇంకొక ప్రభుత్వం ఉండవచ్చు. అల్టిమేట్‌గా ఇన్‌స్టిట్యూషన్ అనేది ఇంపార్టెంట్. ఇంత పెద్ద లాంగ్‌లాస్టింగ్ స్కీమ్‌కు సంబంధించి ఒక సమర్థవంతమైన ఆలోచనతో ముందుకు పోతున్నాము. ఆన్యువల్లీ తప్పకుండా ఎంతైతే ఒఅండ్ఎమ్ ద్వారా మెయింటెనెన్సుకు దాదాపుగా రూ.800కోట్లు అవుతుందని అంచనా వేస్తున్నాము. అది పెరగవచ్చు, తగ్గవచ్చు. లేదా అందులో కొంచెం తేడా ఉండవచ్చు. కాని స్థూలంగా రూ.875కోట్లు అని అనుకుంటున్నాము. కాని మున్సిపాలిటీలు, కార్పోరేషన్స్ కలుపుకుంటే మరొక రూ.900కోట్లు కావచ్చు. అల్టిమేట్‌గా సెన్సిటైజేషన్ డిసిప్లెయిన్ ఎందుకంటే, we have seen in Gujarat. People are willing to pay for quality services. అక్కడ పవర్ సబ్సిడీ లేదు, ఫ్రీ పవర్ లేదు. అందరూ బిల్లులు కడుతున్నారు. ఎందుకంటే క్వాలిటీ పవర్ ఇస్తున్నారు. క్వాలిటీ వాటర్ సప్లై చేస్తున్నారు. 29రాష్ట్రాలలో ఏ రాష్ట్రం చేయని విధంగా మీకు బ్రహ్మాండంగా ఇంటింటికి నల్లా పెట్టి నీళ్లు ఇస్తామంటే ప్రజలంతా హర్షిస్తున్నారు, సంతోషిస్తున్నారు. ఈ స్కీమ్‌కు మా ప్రతిపక్ష పార్టీలు, ప్రతిపక్ష సభ్యులు కూడా సహకరించాలని కోరుతున్నాను.

## వైద్య, ఆరోగ్య రంగంలో పెట్టుబడులు

ప్రశ్న నెం .36(1662)

సర్వశ్రీ సిహెచ్. రమేష్ (వేములవాడ), హనుమంత్ షిండే (జుక్కల్), చల్లా ధర్మారెడ్డి – గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. వైద్య, ఆరోగ్య రంగాలలో పెట్టుబడి పెట్టేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి పరుస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, ఆ వివరాలేమిటి;

ఇ. ఇప్పటి వరకు ప్రభుత్వంతో ఏవేని సంస్థలు అవగాహన ఒప్పందాలను కుదుర్చుకున్నాయా;

ఈ. అయితే పెట్టుబడి పెట్టే మొత్తాల పరిమాణంతో పాటు సదరు వివరాలేమిటి?

వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి (డా.సి . లక్ష్మారెడ్డి): అ) అవునండీ.

ఆ. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన మెస్సర్స్ ఇండో యుకె హెల్త్ కేర్ ప్రయివేటు లిమిటెడ్, నెదర్‌ల్యాండ్స్‌కు చెందిన రాబో బ్యాంక్ సహకారంతో నెదర్లాండ్స్‌కు చెందిన ఎన్‌రాఫ్ – నోరియస్

అనుబంధ కంపెనీ మెస్సర్స్ ఎన్‌రాఫ్ నోరియస్ ఇండియాలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆశక్తి చూపించాయి.

ఇ) అవునండీ.

ఈ) రూ.1000 కోట్ల ప్రతిపాదిత పెట్టుబడితో యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన మెస్సర్స్ ఇండో యుకె హెల్త్‌కేర్ ప్రయివేటు లిమిటెడ్ తే.5.2.2016ని ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

శ్రీ సిహెచ్. రమేష్: అధ్యక్షా, ఈ ఒప్పందాల వెనుక మన బడ్జెట్‌లో చెప్పిన విధంగా మొత్తం హెల్త్‌సిస్టమ్ ప్రక్షాళన జరగాలనే విషయం గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. దానికనుగుణంగానే బడ్జెట్‌లో రూ.5967 కోట్లు పెట్టారు. రూ.1000 కోట్లు ఎక్కువగా పెట్టడం జరిగింది. ప్రభుత్వమే వైద్యాన్ని సంపూర్ణంగా ప్రజలందరికీ అందించాలనే ఉద్దేశ్యముతో ఈ గొప్ప కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకుంది. ఈ రెండు కంపెనీలు నెదర్‌ల్యాండ్స్‌లో, ఒకటి యు.కెలో ఉన్న కంపెనీలు. యూరోపియన్ మాడల్‌లో ఉన్నది. యూరోపియన్ మోడల్‌లో ఇన్స్యూరెన్స్ మ్యాన్‌డేటరీ . ప్రయివేటుగా కాకుండా వంద శాతం ప్రజలందరికీ వైద్యం అందించే సిస్టమ్‌లో నుండి వచ్చిన కంపెనీ . యుకె కాని ఎలోనోనిస్ కంపెనీ నెదర్‌ల్యాండ్స్‌లో ప్రజలకు అవసరమున్న వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేసే నైపుణ్యత గల మేనేజ్‌మెంట్ సృష్టించే కంపెనీలు. ఇది కట్టడానికో, అప్పుకోసమో ఇచ్చిన కంపెనీలు అనుకుంటే పొరపాటు. యూరోపియన్ మోడల్ ప్రపంచవ్యాప్తంగా సక్సెస్‌ఫుల్ అయింది.

గౌరవ మంత్రిగారు శ్రీలంకకు, తమిళనాడుకు వెళ్లడానికి కారణం ఇదే. శ్రీలంకలో ఇదే కంపెనీలు ముఖ్యంగా న్యోనియస్ కంపెనీ గొప్పగా అక్కడ వైద్య సేవలు అందిస్తున్నది. శ్రీలంకలో ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా గొప్పగా లో – మోర్టాలిటీ రేటు ఉంది. లైఫ్ ఎక్స్‌పెక్టెన్సీ 74 సంవత్సరాలు మహిళలకు, యుఎస్‌లో 79 సంవత్సరాలు ఉంది. మహిళలలో విద్య 90 శాతం . పాపులేషన్ గ్రోత్ ఫ్యామిలీ ప్లానింగ్ వారి జనాభా 0.9 పెరుగుతుంది. వీటన్నిటికి ప్రజారోగ్య విధానం వల్ల ప్రజలను భాగస్వాములను చేసినటువంటి కార్యక్రమాలలో ఉన్నటువంటి ఈ సంస్థలు నెదర్‌ల్యాండ్స్, ఇంగ్లండ్‌లలో, శ్రీలంకలో ఇతర దేశాలలో గొప్ప కార్యక్రమాలు చేశారు. గత ప్రభుత్వాలు విద్యను, వైద్యాన్ని పూర్తిగా ప్రయివేటీకరణ చేసి కొంతమంది లాభాల కొరకు గుత్తేదారులకు ఇచ్చివేశారు. దానిని ఇప్పుడు మనం వెనుకకు తీసుకురావాలి. తెలంగాణ ప్రభుత్వం విద్యను, వైద్యాన్ని తన చేతులలోకి తీసుకొని ప్రజల కోసం చేయాలని గొప్ప కార్యక్రమం చేయడం జరుగుతుంది. ఇవి కంపెనీలు కావు. వీటికి ఒక ఫిలాసఫీ ఉన్నది. ఈ దేశాలలో పూర్తిగా ప్రజల భాగస్వామ్యం ద్వారా జరుగుతుంది. మ్యాన్‌డేటరీగా ఇన్స్యూరెన్స్ సిస్టమ్ ఉన్నది. కాబట్టి, మన దగ్గర అటువంటి విధానం సంపూర్ణంగా తీసుకురావాలి. వైద్యవిద్య అనేది ప్రభుత్వం చేతులలోకి రావడం అనే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టాలి. వైద్య విధానంలో సమూలంగా మార్పులు జరిగేటువంటి క్రమంలో మనం రూ.5900 కోట్లు పెట్టుకోవడం జరిగింది. అదే విధంగా రూ. 2000కోట్లతో ఈ సంస్థలను తీసుకువస్తే బాగుంటుంది. అక్కడ వైద్య కళాశాలలు, హాస్పిటల్సు కూడా ఉన్నాయి. మూడు నాలుగు వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. వీటిని మనం ఉపయోగించుకోవాలి. మొత్తం వైద్య విధానాన్ని సమూలంగా మార్పు చేసే విధానంలో భాగంగా ఈ కార్యక్రమం విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

**11.00 ఉ.** శ్రీ హనుమంత్ షిండే: అధ్యక్షా, భారీ అంతర్జాతీయ సంస్థలు మన రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య రంగానికి సంబంధించి పెట్టుబడులు పెట్టడానికి ఆస్కారం చూపుతున్న విషయం వాస్తవమేనా అంటే వాస్తవం అని మంత్రి గారు అన్నారు, చాలా సంతోషం. ఏ సంస్థలు ఇప్పటి వరకూ ముందుకు వచ్చాయి, ఇప్పటివరకూ ఏ సంస్థలు ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నాయి, ఏ మేరకు పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందనే వివరాలు తెలపాలని కోరుతున్నాను. సమైక్య పాలనలో గ్రామీణ ప్రాంతానికి సంబంధించి వైద్య, ఆరోగ్య రంగం అన్ని విధాలుగా నిర్లక్ష్యానికి గురయ్యింది. మీరు ఏ నియోజకవర్గం తీసుకున్నా, ఆ నియోజకవర్గంలోని హాస్పిటల్స్ పరిస్థితిని చూడండి, చాలా దారుణంగా ఉంది. హాస్పిటల్స్ బాగా లేవు, హాస్పిటల్స్‌లో డాక్టర్లు ఉండడం లేదు, ఉన్న డాక్టర్లు కాంట్రాక్ట్ బేసిస్‌పై పనిచేస్తున్నారు. వైద్య ఆరోగ్య రంగం అస్తవ్యస్థంగా ఉంది. ఒక నియోజకవర్గాన్ని తీసుకొని, జనాభా ప్రాతిపదికన, మండలాల వారీగా, ఒక మండలంలో ముప్పై పడకల ఆసుపత్రి ఉండాలా లేక కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ ఉండాలా అనేది చూడాలి. ఎంత మంది డాక్టర్లుండాలి, ఏ విధమైన ఆసుపత్రి ఉండాలి, ఎంత మంది నర్సులుండాలి, ఎంత మంది స్టాఫ్ నర్సులుండాలి, ఎంత మంది ఏఎన్ఎమ్స్ ఉండాలి అనే విషయమై సమీక్ష చేసి ఒక విధమైన పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. జుక్కల్ కొంత మారుమూల ప్రాంతంలో ఉంది. బిచ్కుంద సెంటర్‌లో ఉంటుంది కాబట్టి అక్కడ

వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చెయ్యాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను. అయిదు కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి. ఆ అయిదు కోట్ల రూపాయలు ఈ వంద పడకల ఆసుపత్రికి అనుసంధించాలని, బిచ్‌కుందలో వంద పడకల ఆసుపత్రిని పెట్టడానికి ఏర్పాటు చెయ్యాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సి. లక్ష్మారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు రమేష్‌గారు, షిండే గారు ప్రభుత్వ కార్యక్రమాలకు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. 2015 లో భారత ప్రధాని, బ్రిటన్ ప్రధాని మధ్య పెట్టుబడుల గురించి ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. ఇండో హెల్త్‌కేర్ సంస్థ వాళ్లు బిలియన్ పౌండ్స్‌ను భారతదేశంలో పెట్టుబడి పెట్టాలని, 11 అత్యాధునిక ప్రమాణాలతో కూడిన ఆసుపత్రులను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆసుపత్రిని ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. వెయ్యి కోట్ల రూపాయలతో ఆసుపత్రిని ఏర్పాటు చేస్తే మూడు వేల మందికి ఎంప్లాయిమెంట్‌ను కల్పించడమే కాకుండా మన రాష్ట్ర ప్రజలకు మంచి వైద్యం అందడానికి అవకాశం ఉంటుంది. నెదర్లాండ్‌కు చెందిన ఎన్‌రాఫ్-నోరియస్ సంస్థ రాబో బ్యాంక్ సహకారంతో మన రాష్ట్రంలో కొత్త ఆసుపత్రిని నిర్మించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికి పెట్టుబడి పెట్టడానికి ఆ సంస్థ ముందుకు రావడం జరిగింది. వారితో చర్చించడం జరిగింది. శ్రీలంకలో వారు నిర్మిస్తున్న ఆసుపత్రిని కూడా మేము చూసి రావడం జరిగింది. తొందరలో ఆ సంస్థవారిని ఇక్కడికి పిలిచి క్లియర్‌గా డిస్కస్ చేసి ముందుకు వెళ్లడం జరుగుతుంది. షిండే గారు అడిగినట్లు ఆరోగ్య విధానానికి సంబంధించి రాష్ట్రంలో హెల్త్ డిస్ట్రిక్ట్స్‌ను ఏర్పాటు చేస్తున్నాము. ఎక్కడెక్కడ ఆసుపత్రులు ఉండాలి, ఎన్ని ఉండాలి, ఏ స్థాయిలో ఉండాలి అనే విషయాలను గురించి కూడా పరిశీలన చేస్తున్నాము. జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్‌కుందలోని వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడం గురించి ఎంఎల్ఏ గారు అడిగారు. దానిపైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

MR. SPEAKER: The remaining questions are postponed.

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1. రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శ్రీ ఆర్. కృష్ణయ్య గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2. రాష్ట్రంలో మూసివేసిన నిజామ్ చక్కెర ఫ్యాక్టరీలను తిరిగి ప్రారంభించాలని కోరుతూ శ్రీ ఆర్. రవీంద్రకుమార్ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

3. రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని శ్రీ సున్నం రాజయ్య ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

## జీరో అవర్

శ్రీమతి కోవా లక్ష్మి : అధ్యక్షా, సభకు నమస్కారం. మా ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని తిర్యాని మండలంలో సింగరేణికి సంబంధించి 2001 నుండి ఓపెన్‌కాస్ట్ మైనింగ్ మొదలయ్యింది. మొత్తం మూడు ఓపెన్ కాస్టుల ద్వారా మైనింగ్ జరుగుతుంది. అప్పటి నుండి సింగరేణి, రెవెన్యూ అధికారులు సర్వే సరిగ్గా చేయలేదు. దాదాపు 550 ఎకరాలకు సంబంధించి భూమి కోల్పోయిన వారికి కాంపన్సేషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఉల్లిపిట్ట గ్రామంలో 350 కుటుంబాలున్నాయి. అక్కడ నుండి వారిని తరలించి పునరావాసం కల్పించాలి. చాలా రోజుల నుండి వారు నిర్లక్ష్యానికి గురవుతున్నారు. వారి భూములను తీసుకున్నారు. ఇప్పటివరకూ సర్వే చేయలేదు. ఉల్లిపిట్ట గ్రామ సభ్యులకు పునరావాసం కల్పించలేదు కాబట్టి వారికి పునరావాసం కల్పించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్న : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. ఈ విషయమై, తరువాత వారికి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ ఎన్. భాస్కర్ రావు : అధ్యక్షా, మా మిర్యాలగూడ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో 400-500 ఫీట్ల వరకూ బోర్లు పడడం లేదు. అందువల్ల తాగునీటికి ఇబ్బంది వచ్చింది. ఆంధ్రా వాళ్లు కృష్ణా వాటర్ బోర్డ్ అని ఏర్పాటు చేసి, ఇప్పటివరకూ, ఆరు టీఎంసీల నీటికి రైట్ కెనాల్ ద్వారా కిందకి తీసుకోవడం జరిగింది. మనకు ఇంతవరకూ లెఫ్ట్ కెనాల్‌లో నీళ్లు వదలకపోవడం వల్ల చెరువులు నిండలేదు. మా జిల్లా మంత్రి గారికి, జిల్లా కలెక్టర్ గారికి ఎన్నిసార్లు విన్నవించినా ఏదో వంక చెబుతున్నారు. నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ, ఖమ్మం, మధిర, సత్తుపల్లికి నియోజకవర్గాలకు సంబంధించిన ఎంఎల్ఏలందరూ అపోజిషన్ పార్టీకి చెందిన వారే. వారి పరువు బజారున పడే పరిస్థితి వచ్చింది.

దీనిపై తక్షణమే చర్య తీసుకొని, తొందరగా లెఫ్ట్ కెనాల్‌కు నీళ్లు వదిలి పెట్టి చెరువులను నింపితే గ్రౌండ్ వాటర్ పైకి వచ్చి మేలు జరుగుతుంది. నా దగ్గర పది గ్రామాలకు సంబంధించిన స్కీమ్ రెడీగా ఉంది. మీరు ముప్పై కోట్ల రూపాయలు ఇస్తే గజ్వేల్ నియోజకవర్గం కంటే ముందు కాంగ్రెస్ పార్టీ గెలిచిన చోట ఇంటింటికీ నల్లా ద్వారా మంచినీళ్లు వచ్చే కార్యక్రమం పూర్తిచేసినట్లు అవుతుంది. ముప్పై కోట్ల రూపాయలు ఇస్తే, నెలా పదిహేను రోజులలో 15 గ్రామాలకు నీళ్లు వస్తాయి. అపోజిషన్ పార్టీ నియోజకవర్గంలో ముందు నల్లాల ద్వారా నీటిని ఇచ్చిన ఘనత కూడా మీకే దక్కుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, అభివృద్ధి పనుల విషయానికి వచ్చినప్పుడు, ముఖ్యంగా తాగునీటి సమస్య విషయానికి వచ్చినప్పుడు మాకు ఎలాంటి తారతమ్యాలు లేవు. గౌరవసభ్యులు చెప్పినట్లు తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది కాబట్టి ముఖ్యమంత్రి గారు చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే రూ. 300 కోట్లు మంజూరు చేశారు. వారు చెప్పిన నియోజకవర్గాలకు సంబంధించి కెనాల్ సమస్యలు, చెరువులను నింపడం వంటి విషయాలన్నింటినీ నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా సమస్యలను పరిష్కరిస్తామని విజ్ఞప్తి చేస్తున్నాను.

**11.10 ఉ.** శ్రీ తీగల కృష్ణారెడ్డి (మహేశ్వరం): అధ్యక్షా, మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు వైద్య, ఆరోగ్య రంగంలో అనేక రకాలైన మార్పులు తీసుకొచ్చి ప్రజల ఆరోగ్యం కోసం చాలా నిధులు కేటాయించారు. మా మహేశ్వరం నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రి మంజూరైనదని చాలారోజుల నుంచి చెబుతున్నారు. కాబట్టి తక్షణమే మంత్రిగారు కలుగజేసుకొని మా ప్రాంతంలో ఉండే హరిజన, గిరిజనులకు మేలు జరిగే విధంగా చూడాలి. మా నియోజకవర్గంలో 23 గ్రామ పంచాయతీలున్నాయి. మా ప్రాంతంలోని బెంగుళూరు రోడ్డులో గానీ, శ్రీశైలం రోడ్డులో గానీ ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నది. ఇప్పటికే ముప్పై పడకల ఆసుపత్రి ఉన్నది కానీ, అది శిథిలావస్థలో ఉన్నందున మంత్రిగారు చొరవ తీసుకొని మా ప్రాంతంలో ఉన్న ఆసుపత్రికి నిధులు కేటాయించి తక్షణమే ఆసుపత్రికి నూతన భవనం కట్టించాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ఆసుపత్రి స్ట్రెంగ్తెనింగ్‌కి నిధులు వెంటనే మంజూరు చేయడం జరుగుతుంది. వంద పడకల ఆసుపత్రికి సంబంధించిన ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

శ్రీ ఆర్. కృష్ణయ్య (ఎల్.బి.నగర్): అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్-II నోటిఫికేషన్‌ను జారీ చేసినందుకు అభినందిస్తున్నాను. అయితే మొత్తం 22 శాఖలలో పోస్టులు ఖాళీలుంటే కేవలం 5 శాఖలలోని 439 పోస్టులను నోటిఫై చేశారు. దీని కోసం 5 లక్షల 68వేల నిరుద్యోగులు దరఖాస్తు చేశారు. ఇంకా 17 శాఖలలో దాదాపు 3,500 పోస్టులకుపైగా డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కావలసిన అవసరమున్నది. నిరుద్యోగులు 3,500 పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అడుగుతున్నారు. ఒక్క రెవెన్యూ శాఖలోనే 300లకు పైగా డెప్యూటీ తహశీల్దార్ పోస్టులు ఖాళీలున్నాయి. చాలా శాఖలు వారి శాఖలలో ఉన్న ఖాళీల భర్తీ ప్రక్రియ గురించి ఆర్థిక శాఖకు లేఖ రాసినప్పటికీ ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇవ్వకుండా కేవలం 439 పోస్టులతోనే సరిపెట్టుకోమన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు. అందుకే అన్ని శాఖల డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా 30 శాతం పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరమున్నది. కాబట్టి వెంటనే 3,500 పోస్టులను భర్తీ చేయాలి. అంతే కాకుండా 3,500 పోస్టులు నోటిఫై చేయడంతోబాటు ఇప్పటికే నోటిఫై చేసి గ్రూప్-II పరీక్షలను మూడు నెలలు వాయిదా వేయాలని నిన్న చాలామంది పెద్దఎత్తున గొడవ చేశారు.

అదే విధంగా ప్రధానమంత్రి గారు గ్రూప్-I, సివిల్ సర్వీసెస్‌కు తప్ప మిగతా అన్ని రకాల పోస్టులకు ఇంటర్వ్యూ ఎత్తివేయాలని ఆదేశాలిచ్చారు. అదే విధంగా గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇంటర్వ్యూలు ఎత్తివేయాలని మేం కోరితే అప్పటి ముఖ్యమంత్రి గారు గ్రూప్-II పోస్టులకు ఇంటర్వ్యూలు తీసేస్తామని చెప్పారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మళ్లీ అన్ని రకాల పోస్టులకు ఇంటర్వ్యూలు పెడతామంటున్నారు. ఇంటర్వ్యూలు పెట్టడం మూలంగా అవినీతి, అక్రమాలు జరిగే ప్రమాదముంటుంది. ఇప్పుడు టి.పి.ఎస్.సిలో ఉన్న ఛైర్మన్ హానెస్ట్ కావచ్చు కానీ ఈ నిబంధన భవిష్యత్తులో అనేక రకాల అపోహలకు దారితీస్తుంది కాబట్టి 3,500 పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ఇంటర్వ్యూ విధానాన్ని ఎత్తివేయాలి. గ్రూప్-II పరీక్షలను మూడు నెలలు వాయిదా వేయాలని విద్యార్థులు రోడ్లమీదికొచ్చి ఉద్యమాలు చేస్తున్నారు. గ్రూప్-IIతోబాటు గ్రూప్-IIIలో 8వేల పోస్టులు ఖాళీలున్నాయి. గ్రూప్-IV లో క్లరికల్ పోస్టులు దాదాపుగా 30వేలు ఖాళీలున్నాయి. ఈ పోస్టుల భర్తీకి కూడా నోటిఫికేషన్ ఇవ్వడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు. సచివాలయంలో ఏ సెక్షన్‌కి వెళ్లినా సిబ్బంది కొరత వల్ల ఖాళీ కుర్చీలు కనిపిస్తున్నాయి. డైరెక్టరేట్లలో ఖాళీ కుర్చీలు కనిపిస్తున్నాయి. ఇది నిరుద్యోగులకు సంబంధించిన అంశం కాబట్టి పోస్టుల సంఖ్యను

పెంచడానికి, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి కొత్త నోటిఫికేషన్‌లు జారీచేయడానికి చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. వాటిని ప్రభుత్వపరంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బానోతు శంకర్ నాయక్ (మహబూబాబాద్)ః అధ్యక్షా, ముందుగా సభకు నా హృదయపూర్వక నమస్కారాలు. గతంలో ప్రభుత్వానికి మా ఏరియా ఆసుపత్రి గురించి దరఖాస్తు సమర్పించాం. మాది ట్రైబల్ ఏరియా. పక్కనే ఉన్న డోర్నకల్ నియోజకవర్గం కావచ్చు, ఇల్లందు నియోజకవర్గం కావచ్చు రెండు లక్షల జనాభా మా ఏరియా ఆసుపత్రి మీద ఆధారపడతారు. ఇప్పుడున్న 100 పడకల ఆసుపత్రిని 300 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని ఇదివరకే దరఖాస్తు సమర్పించాం. కాబట్టి వెంటనే ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని పేదప్రజలను ఆదుకోవాలని కోరుతూ, తాగునీటి సమస్య కూడా చాలా తీవ్రంగా ఉన్నందున మంత్రిగారు మిషన్ భగీరథ కింద మొదటిదశలోనే మా ప్రాంతానికి తాగునీరు సరఫరా జరిగే విధంగా పనులు చేపట్టాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. లక్ష్మారెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ దొంతి మాధవరెడ్డి (నర్సంపేట)ః అధ్యక్షా, వరంగల్ జిల్లాలోని అటవీ ప్రాంతంలో గత 20 సంవత్సరాలకు పైబడి వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన రైతులందరికీ గత ప్రభుత్వం వారికి హక్కు పత్రాలు, పట్టేదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం జరిగింది. అటవీ శాఖ అధికారులు సదరు రైతుల దగ్గరికెళ్లి వారి దగ్గర పట్టా పాస్‌పుస్తకాలు ఉండి సేద్యం చేసుకుంటున్నప్పటికీ వారిని ఇబ్బంది పెడుతున్నారు. గూడూరు మండలంలో గానీ, ఖానాపూర్ మండలంలో గానీ కొత్తగూడ, ములుగు వంటి అటవీ ప్రాంతాలలో నివశిస్తున్న రైతుల మీద పెట్టిన అక్రమ కేసులను నివారించి పట్టేదారు పాస్ పుస్తకాలు ఉన్నవారికి వ్యవసాయం చేసుకునే అవకాశం కల్పించాలని మీద్వారా అటవీ శాఖామాత్యుల వారిని కోరుతూ, నిర్దిష్టమైన ఆదేశాలనిచ్చి వెంటనే ఆ కేసులను ఎత్తేయాలని మీద్వారా మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జోగు రామన్నః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. పరిశీలించి తగిన సమాధానం పంపడం జరుగుతుంది.

శ్రీ జి. విఠల్ రెడ్డి (ముథోల్)ః అధ్యక్షా, గ్రామ పంచాయతీలలో మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పంచాయతీ వ్యవస్థ అమలులోకి వచ్చినప్పటి నుంచి కారోబార్‌లు ఉన్నారు. వీరిలో క్వాలిఫైడ్ వారు కూడా ఉన్నారు. వీరికి ప్రభుత్వం నుంచి రెగ్యులర్‌గా జీతాలు అందడం లేదు. కారోబార్‌లకు చాలీచాలని జీతాలు రూ.600 నుంచి రూ.1000 మాత్రమే చెల్లిస్తున్నారు. క్వాలిఫైడ్ అయి ఉండి ఇరవై, ముప్పై సంవత్సరాల నుంచి కారోబార్‌గా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయనందున వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మన గౌరవ ముఖ్యమంత్రి గారు అంగన్‌వాడీలకు, హోంగార్డులకు, ఇతర శాఖలలో పనిచేస్తున్న వివిధ రకాల ఉద్యోగులకు జీతాలు పెంచడం జరిగింది. కారోబార్‌లు లేకపోతే గ్రామాలలో ఎటువంటి పని జరగదు. ప్రజాప్రతినిధి ఏ గ్రామానికి వెళ్లినా కూడా కారోబార్‌ల సేవలు చాలా అవసరం. కాబట్టి క్వాలిఫైడ్ ఉన్న కారోబార్‌లను పర్మినెంట్ చేయడంతోబాటు వారి జీతభత్యాలను కూడా పెంచాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు విఠల్‌రెడ్డి గారు కారోబార్‌ల సమస్యల గురించి చెప్పారు, నోట్ చేసుకోవడం జరిగింది.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! آج پورے تلنگانہ اسٹیٹ میں سب سے بڑا جو problem چل رہا ہے وہ والدین کے لئے سب سے بڑا مسئلہ بن گیا ہے۔ جیسا آپ جانتے ہیں کہ private schools کے اندر admission لیتے وقت ایک فیس رہتی ہے، اس کے بعد ہر سال 30% سے زیادہ فیس بڑھائی جاری ہے۔ جیسا آپ جانتے ہیں international schools ہوں یا جو بھی خانگی اسکولس ہوں، مثال کے طور پر میں ایک بات کہنا چاہتا ہوں، Meridian School جو بنجارہ ہلز پر ہے، 2010ء میں ایک لڑکی پہلی جماعت میں داخلہ لیتی ہے، اس کی tuition fees 54,560/- تھی ہے۔ آج وہ لڑکی جب پانچویں جماعت پاس کرکے چھٹی جماعت میں جاتی ہے تو اس سے کہا جاتا ہے کہ 1,31,000/- plus 310 فیس دیجئے annual fees plus 50,000/- دیجئے۔ اس کا مطلب والدین کو آج اپنے زیور بیچ کر یا اپنے گھروں کو رہن رکھ کر بچوں کو پڑھانے کی نوبت آرہی ہے۔ کسی کے گھر میں اگر چار بچے ہوں تو آٹھ سے دس لاکھ اگر وہ فیس دیں گے تو وہ اپنے بچوں کو کیسے پڑھائیں گے؟ ایسی حالت میں حکومت کو خاص طور سے توجہ دینا چاہئے اور فیس کے لئے کیا پیمانہ fix کرنا چاہئے، اسکیل fix کرنا چاہئے۔ socio economic backward class کے جو ہیں ویسے اسکولس میں G.O. کے حساب سے ان کے seats کے جو ہیں، ان کو free میں پڑھانا چاہئے۔ اس طرح سے ہم تعلیم کو آگے بڑھا سکتے ہیں۔ تو اس پر تمام لوگوں کو خاص توجہ دینا چاہئے۔ میرے ساتھ سب MLAs موجود ہیں، سب کو معلوم ہے آئے دن لوگ خودکشی کرنے پر مجبور ہو رہے ہیں، والدین پریشان ہیں، طلبہ کو امتحانات میں بیٹھنے نہیں دیا جا رہا ہے۔ تو میں آپ کے ذریعہ حکومت سے یہ چاہتا ہوں کہ اس مسئلہ پر خاص طور پر توجہ دیجئے۔

**11.20** [illegible]

విషయాలు వాస్తవాలే. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు పెద్ద ఫీజులను వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఆ విషయమై ఎంక్వైరీని కూడా వేశాము. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటాము.

శ్రీ కె. విద్యాసాగర్(కోరుట్ల): అధ్యక్షా, కోరుట్ల నియోజకవర్గంలో

రెండు మున్సిపాలిటీలు ఉన్నాయి. నీటి ఎద్దడి దృష్ట్యా గత నాలుగు నెలలుగా ఒక మండలంలో 30 ట్యాంకర్లను,మరో మండలంలో 40 ట్యాంకర్ల ద్వార నీటిని అందిస్తున్నాము. గ్రామాల్లోని చెరువుల్లో చుక్క నీరు కూడా లేదు. పశువులు, ప్రజలు త్రాగడానికి నీరు లేదు. ఈ నీటి ఎద్దడిని నివారించడానికి తగు చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు విద్యాసాగర్ రావు గారు చెప్పిన త్రాగు నీటి ఎద్దడికి సంబంధించిన విషయంలో ఇప్పటికే రూ.300 కోట్లను విడుదల చేయడం జరిగింది. ఇంకా ఏమైనా ఇబ్బంది ఉన్నట్లైతే తప్పకుండా పరిశీలిస్తాం.

శ్రీ టి. రామ్ మోహన్ రెడ్డి(పరిగి): అధ్యక్షా, నేను నిన్న శాసన సభలో ఉన్నప్పుడు మాజీ శాసన సభ్యులు హరీశ్వర్ రెడ్డి గారు మార్కెట్‌యార్డ్‌లోపల షాపింగ్ కాంప్లెక్స్‌కు శంఖు స్థాపన చేశారు. గతంలో ఇదే విధంగా మిషన్ కాకతీయ పథకానికి ఫౌండేషన్ స్టోన్‌ని వేయడం జరిగింది. ఆ విషయాన్ని మీ దృష్టికి తీసుకువచ్చినప్పటికి అధికారులపై, హరీశ్వర్ రెడ్డి గారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ విధంగా శాసన సభ్యులు శాసన సభలో ఉన్నప్పుడు నియోజకవర్గాల్లో ఏవిధంగా ఫౌండేషన్ స్టోన్ ని వేస్తున్నారనే విషయాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఆ షాపింగ్ కాంప్లెక్స్ దగ్గర గత 20-25 సంవత్సరాలుగా పేద వ్యక్తులు చిన్న చిన్న దుకాణాలను పెట్టుకొని వ్యాపారం చేసుకుంటున్నారు. ఆ దుకాణాలను మెయింటెయిన్ చేసుకుంటున్న వారు ప్రభుత్వానికి రెంట్, అడ్వాన్స్‌లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ఆ విషయమై ఒక రిప్రజెంటేషన్‌ని నాకు సమర్పించడం జరిగింది. ఆ మంత్రి గారు సభలో లేనందున ఆ రిప్రజెంటేషన్‌ను మంత్రి గారికి పంపిస్తాను. గత 20-25 సంవత్సరాలు అక్కడ జీవనోపాధిని వారికే ఆ షాపులను కేటాయిస్తే వారు భవిష్యత్తులో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని మీ ద్వార మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాము. తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి (మనుగోడు): అధ్యక్షా, హైదరాబాద్ నుండి విజయవాడకు వెళ్లే NH-65 రహదారి నిర్మాణం బివోటి పద్ధతిలో జరిగింది. కానీ, ఆ నిర్మాణం అసంపూర్తిగా ఉంది. టోల్‌గేటు పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారు. అండర్ పాస్ లేదు. ఏ ఉద్దేశం కోసమైతే దానిని నిర్మిస్తున్నామో అటువంటి ఉద్దేశం ఎక్కడా కూడా అమలు పరచలేకపోతున్నాము. యల్లగిరి స్టేజ్ వద్ద ప్రమాదాల వల్ల 150 మంది వ్యక్తులు చనిపోయారు. ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ రోడ్డుని నిర్మించుకోవడం జరిగింది. కానీ, దానికి విరుద్ధంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఖైతాపూర్ స్టేజీ వద్ద ఒకేసారి 100 గొర్రెలు,10 బర్రెలు చనిపోయాయి. ఎక్కడ సర్వీసు రోడ్లు, డ్రైనేజీ సిస్టమ్, గ్రీనరీని ఎక్కడా పూర్తి చేయలేదు. అంతర్జాతీయ స్థాయిలో ఈ రోడ్డుని నిర్మాణం చేసుకోవాలి. ఎక్కడ ఆ నిబంధనలను పాటించలేదు. కానీ, టోల్‌గేటు ద్వార డబ్బులను వసూలు చేస్తున్నారు. టోల్‌గేట్ పెట్టిన 90 రోజుల్లోగా అసంపూర్తిగా ఉన్న సమస్యలన్నింటిని పూర్తి చేసుకోవాలి. కానీ, ఆవిధంగా పనులు జరగడం లేదు. ఈ విషయమై NHAI, cgm గారికి ఎన్నోమార్లు విన్నపించినప్పటికి ఎటువంటి ఫలితం లేకపోయింది. చౌటుప్పల్ దగ్గర ఒక బైపాస్ రోడ్‌ని, అండర్‌పాస్‌వేలు లేని చోట అండర్ పాస్‌లను నిర్మాణం చేసుకున్నట్లైతే ఈ ప్రమాదాలు తగ్గించుకునే అవకాశం ఉన్నందున ఈ విషయాన్ని పరిశీలించాలని ఆర్ అండ్ బి మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు: గౌరవ సభ్యులు చెప్పిన సమస్యను NHAI దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కరించడానికి తప్పకుండా కృషి చేస్తాము.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్: అధ్యక్షా, నా నియోజకవర్గంలోని హబ్సీగూడలోని ఉస్మానియ యూనివర్సిటి పరిధిలో క్యాంప్ 1,2,3, 4 లు ఉన్నాయి. దీంట్లో ఉన్న వారందురూ కూడా ఎస్సీ, ఎస్టీ, మైనారిటి సోదరులే. వీరందరూ గత 60 సంవత్సరాలుగా అక్కడ ఉంటున్నారు. వీరందరూ యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల, ఇంజనీరింగ్, యూనివర్సిటీలో ఉన్న బిల్డింగ్‌లను కట్టిన పనివారు. వీరు కొన్ని సంవత్సరాలు ముషీరాబాద్ నియోజకవర్గంలో, కొన్ని సంవత్సరాలు సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఉన్నారు. గత ఐదు సంవత్సరాలు వీరు నా నియోజకవర్గంలోకి వచ్చారు. వీరికి కరెంటు కనెక్షన్, త్రాగడానికి నీళ్లు లేవు. అక్కడ అంతా మురికి కూపంలాగ ఉంటుంది. వీరి సమస్యలను శాశ్వతంగా పరిష్కారం చేయడం కోసం అక్కడ మంచినీటి, కరెంటు వ్యవస్థలను, వీరందరూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పొందటానికి అర్హత కలిగిన వారే. వాళ్లందరికి ప్రణాళికబద్ధంగా ఒక స్పష్టమైన కార్యక్రమాన్ని తీసుకోవాలని పురపాలక శాఖ మంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రభాకర్ గారు లేవనెత్తిన క్యాంప్ 1,2,3 సమస్యలను నోట్ చేసుకున్నాము. తప్పకుండా పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ చెన్నమనేని రమేష్: అధ్యక్షా, వ్యవసాయ రంగంలో పెద్దగా

మార్పు జరగాలని ఉద్దేశంతో ఈ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రహార్టికల్చర్ కార్పొరేషన్‌ని స్థాపించడానికి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా కూరగాయలు, పండ్లు, పూల మొక్కల పెంపకం అనేది మా ప్రాంతంలోని జగిత్యాల, మేడిపల్లి, అతలాపూర్ మండలాల్లో పంటలు గొప్పగా జరుగుతాయి. కనుక ఈ ప్రాంతంలో ఒక హార్టికల్చర్ కళాశాల పెట్టడం కోసం ఇది వరకే ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. నా నియోజకవర్గంలో అతలాపూర్ మండలం గంభీర్‌పూర్ గ్రామంలో నాలుగు వందల ఎకరాల స్థలం ఉన్నది. ఈ నాలుగు వందల ఎకరాలు హార్టికల్చర్‌కు ఉపయోగపడుతుంది. అలాగే తెలంగాణలోని గొప్ప మ్యాంగో ఏరియా ఇది. ఉత్తర తెలంగాణలో హార్టికల్చర్ కాలేజ్ లేదు. దక్షిణ తెలంగాణలో పాలెం, వరంగల్‌లో ఇది వరకే మనం ఇచ్చి ఉన్నాము. కనుక ఈ విషయాన్ని కచ్చితంగా పరిశీలించి అతలాపూర్ మండలం గంభీర్‌పూర్‌లో ఉన్న నాలుగు వందల ఎకరాల్లో హార్టికల్చర్ కాలేజ్‌ను నిర్మించాలని, మ్యాంగో సంబంధిత పంటలు ఏవైతే ఉన్నాయో, జగిత్యాల చుట్టుప్రక్కల ప్రాంతాల్లో లాభం జరిగే అవకాశం ఉందని తెలియచేస్తున్నాను. కనుక ఈ విషయాలపై దృష్టిసారించి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి కళాశాలను నిర్మించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో 70వేల

11.30 మంది కార్మికులు మధ్యాహ్న భోజన పథకంలో పని చేస్తున్నారు. వారికి చాలీ చాలని జీతం వెయ్యి రూపాయలు ఇస్తున్నారు. కనీసం వారికి నెలకు 6వేల రూపాయలు కనీస వేతనం ఉండాలని కోరుకుంటూ, వారికి ఇచ్చే వెయ్యి రూపాయలు కూడా 6 లేక 7నెలలకు ఒకసారి ఇస్తున్నారు. తరువాత ఈ మెనూ లో గుడ్డు తప్పనిసరిగా పెట్టాలని వారు అడుగుతున్నారు. కాబట్టి, వారికి ఇచ్చే గుడ్డుకు సంబంధించి కూడా బడ్జెట్ కేటాయింపులు చేయాలి. అదే విధంగా వంట పాత్రలు గాని, వంట శాలలకు సంబంధించినవి సరఫరా చేయాల్సి ఉంది. బడ్జెట్ కేటాయింపుల్లో మెనూకు కూడా కేటాయింపులు ఉంటే బాగుంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకంలో పని చేస్తున్నవారు ప్రభుత్వాన్ని, మంత్రి గారిని కలిసి వారి సమస్యను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాదు వచ్చారు. వారి జీతాలు కూడా సక్రమంగా చెల్లించమని న్యాయమైన డిమాండ్ చేస్తున్నారు. కాబట్టి, వారి డిమాండ్‌లను విద్యాశాఖ మంత్రి గారు తప్పకుండా పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, గౌరవ సభ్యులు లేవనెత్తిన విషయాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తమరి ద్వారా తెలిజేస్తున్నాను.

శ్రీఎస్.ఎ. సంపత్ కుమార్ : అధ్యక్షా, 2సంవత్సరాల క్రితం సార్వత్రిక ఎన్నికల్లో గాని, తరువాత తెలంగాణ రాష్ట్ర విభజనకు ముందు రెండు రాష్ట్రాల మధ్య జరిగే నీటి యుద్ధాల గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు పలుమార్లు ప్రస్తావించారు. ఆర్‌డిఎస్ శాశ్వత పరిష్కారానికి సంబంధించి 2-3 రకాల ఆల్టర్‌నేటివ్ మెజర్స్‌తో ఇరిగేషన్ మంత్రి గారితో రివ్యూ చేశారు. మాకు చాలా సంతోషం అనిపించింది. అనాదిగా ఉండే సమస్య పరిష్కారమౌతుందని చాలా నమ్మకం ఉండేది. కానీ, 2 సంవత్సరాలు గడిచినప్పటికీ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. ఒక కోటి రూపాయలు కూడా కేటాయించలేదు. 2 ప్రాంతంలో 15.9టిఎమ్‌సిలు 87,500 ఎకరాలకు నీరు రావాలి. కానీ, సగం నీరు కూడా రావడం లేదు. కేవలం 30వేల ఎకరాలకు మాత్రమే నీరు వస్తుంది. తుమ్మిళ్ల లిఫ్ట్‌ను చేపట్టడం జరిగింది. రెండేళ్లు పూర్తి అయిపోయింది. ఈ బడ్జెట్‌లో అయినా కేటాయింపులు వస్తాయని అనుకుంటే, రాలేదు. ఈ లిఫ్ట్ జాప్యం అవుతున్న కొద్దీ ఆ ప్రాంత ప్రజలకు ఆందోళన పెరుగుతోంది. పంటలు ఎండిపోతున్నాయి. ముందే కరువు దాపరించింది కనుక ఈ లిఫ్ట్‌ను త్వరగా చేపట్టాలి. ఇరిగేషన్ శాఖకు ఇండిపెండెంట్‌గా 25కోట్ల రూపాయలు వాడుకునే అవకాశం ఉంది కాబట్టి, సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తే తుమ్మిళ్ల లిఫ్ట్‌ను టేకప్ చేయడానికి అవకాశం ఉంటుంది. డిపిఆర్ మొదలు అయింది కాబట్టి, వెంటనే ఆమోదించి నిధులు కేటాయిస్తే అనాదిగా ఉన్న సమస్యలు పరిష్కారమౌతాయి. ఆర్‌డిఎస్ గురించి తెలంగాణ రాష్ట్రంలో తెలియని వారు లేరు. అంత పెద్ద ఎత్తున ఎన్నికలకు వాడుకున్నాము. కానీ, పరిష్కార మార్గంలో మాత్రం అడుగులు వేయడం లేదు. ఈ విషయమై త్వరగా స్పందించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, సంపత్ గారి ఆవేదనకు దగ్గట్టుగానే ప్రభుత్వం స్పందిస్తుంది. తప్పకుండా ఇరిగేషన్ మంత్రి గారి దృష్టిలో పెట్టి ఆయన ఆవేదన చెందకుండా చేసే బాధ్యత ఈ ప్రభుత్వానిది.

శ్రీ దుర్గం చిన్నయ్య(బెల్లంపల్లి) : అధ్యక్షా, నా నియోజకవర్గంలో 6మండలాలు, ఒక మున్సిపాలిటి ఉంది. దురదృష్టవశాత్తు 6మండలాల్లో ఒక్క జూనియర్ కాలేజి కూడా లేదు. ఒక్కొక్క ప్రాంతం హెడ్ క్వార్టర్‌కు 20-30కి.మీల దూరం ఉంది. బెల్లంపల్లికి 4-5 మండలాలు 20-30కిమీల దూరంలో ఉంటాయి. అక్కడ పదో తరగతి

వరకు ఆడ పిల్లలు చదువుకుంటున్నారు. ఇంటర్‌మీడియట్‌కు వెళ్లాలంటే 20-30కిమీలు హెడ్ క్వార్టర్‌కు రావాలి. కాబట్టి, ఈ విషయం అంతకు ముందు మంత్రి గారి దృష్టికి తీసుకుపోవడం, వారు మాట ఇవ్వడం కూడా జరిగింది. 6మండలాల్లో కనీసం 3మండలాల్లో జూనియర్ కాలేజి మంజూరు చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తమరికి తెలియజేస్తున్నాను.

جناب کوثر محی الدین(Janab Kausar Mohiuddin): اسپیکر صاحب! آپ کے ذریعہ میں بتانا چاہتا ہوں کہ حیدرآباد شہر میں مختلف مقامات پر جو پانی کی سربراہی کی جارہی ہے، اس کے اندر کئی مہینوں سے pollution جیسی شکایتیں آرہی ہیں اور اس کے تعلق سے ذمہ دار عہدیداروں سے نمائندگی کرنے کے باوجود بھی کئی مقامات پر کئی علاقوں کے اندر وہ پانی پینے سے لوگ hospitalize ہوئے، اور وہ تمام تفصیلات رکھے گئے۔ ساتھ ہی ساتھ آنے والے دنوں میں موسم گرما میں کئی divisions کے اندر tankers موجود نہیں ہیں، اور اس کے تعلق سے بھی ذمہ دار حضرات جیسا کہ ہمارے ان چارج منسٹر صاحب ہیں، ان کو خاص طور سے Water Works officials سے ایک میٹنگ کرنا چاہئے، اور کئی علاقوں میں، کئی divisions میں جو labourers رہتے ہیں، ایک بار complaint کرنے کے بعد 15-15 دن تک کوئی complaint کو attend نہیں کیا جاتا ہے۔ اس کی وجہ سے بھی کئی علاوں کے اندر، کئی جگہوں پر pollution جیسی شکایتیں آرہی ہیں۔ میں نے تمام تفصیلات ہمارے ایم ڈی واٹر ورکس اور متعلقہ منسٹر صاحب کو بھی بتایا اور آج آپ کے ذریعہ بتانا چاہتا ہوں۔ ان تمام چیزوں کو مدنظر رکھتے ہوئے آپ کو فوری ان تمام شکایتوں کو حل کرنا چاہئے۔

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన హైదరాబాదులో త్రాగు నీటికి సంబంధించిన సమస్యను నోట్ చేసుకున్నాము.

శ్రీ గువ్వల బాల రాజు (అచ్చంపేట): అధ్యక్షా, ఉద్యమ సందర్భంలో ముఖ్యమంత్రి గారు ప్రాంతాలుగా విడిపోదాం ప్రజలుగా కలిసి ఉందాం అని చెప్పిన నినాదానికి యావత్ రాష్ట్రం గర్వపడుతోంది. అందుకు నిదర్శనమే జిహెచ్ఎంసి ఎన్నికల ఫలితాలుగా నేను భావిస్తున్నాను. అచ్చంపేట, ప్రకాశం జిల్లాలను కలుపుతూ కృష్ణా నదిపైన ఒక వంతెన నిర్మాణం చేపట్టాలని గౌరవ మంత్రివర్యులను కోరడం జరిగింది. దానిని ప్రధానంగా తీసుకుని వంతెన నిర్మాణం చేపట్టినట్లైతే వెనుకబడిన అచ్చంపేట నియోజక వర్గం నల్లమల అడవులను టూరిజమ్ ప్రాంతంగా తీర్చిదిద్దడానికి మెండుగా అవకాశాలు ఉన్నాయి. ఈ వంతెన గురించి ఆ ప్రాంత ప్రజలు చాలా ఆలోచిస్తున్నారు, ప్రాధేయపడుతున్నారు. కాబట్టి, మద్దెమడుగు దగ్గర కృష్ణా నదిపైన రెండు కిలో మీటర్ల వంతెన చేపట్టాల్సిన అవసరం ఉంది. సమయం వచ్చింది కాబట్టి, పర్యాటక కేంద్రంగా ఉన్న నల్లమల అడవులలో ఆర్ అండ్ బి మంత్రిగారు ఒక గెస్ట్‌హౌస్ నిర్మాణం కూడా చేపట్టాలని నా నియోజకవర్గం సందర్శించిన సమయంలో విన్నవించడం జరిగింది. దయచేసి ఈ రెండు పనులు చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ : అధ్యక్షా, 2004 సెప్టెంబరు ఒకటవ తారీకు తరువాత రాష్ట్రంలో నియమించబడ్డ ప్రభుత్వ ఉద్యోగులందరికీ అమలు అవుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ (CPS) విధానాన్ని రద్దు చేయాలని, పాత పద్ధతిలో GPF ద్వారా అంగీకరించాలని కోరుతున్నాను. జిఓఎమ్ఎస్ 653, 654, 655 లను వెంటనే రద్దు చేయాలి. తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, 2004 సంవత్సరం తర్వాత నియమితులైన, పదవీ విరమణ చేసిన వారందరికీ ఈ జీఓల వలన నష్టం జరుగుతోంది. పాత జీఓలను వెంటనే అమలు చేయాలి. పదవీ విరమణ చేసిన ఉద్యోగస్తుల ప్రావిడెంట్ ఫండ్ షేర్ మార్కెట్లలో పెట్టడం వలన లాభం వస్తే రిటైర్ అయిన తరువాత వారికి బెనిఫిట్ క్రింద వస్తుంది. ఒకవేళ షేర్ మార్కెట్లు కుప్పకూలి నష్టపోతే రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. భారత పెన్షన్ విధానాన్ని అమలులోకి తీసుకురావాలి. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని సిపిఐ పార్టీ తరపున కోరుకుంటున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. ప్రభుత్వ పరంగా పరిశీలిస్తాము.

శ్రీ ఆరూరి రమేష్ (వర్ధన్నపేట): అధ్యక్షా, నా నియోజక వర్గం వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట నియోజకవర్గం. ఇది ఇద్దరి మంత్రులకు సంబంధించింది. వర్ధన్నపేట నియోజక వర్గం హెడ్ క్వార్టర్‌లో ప్రభుత్వం వైద్యశాల ఉంది. అది వరంగల్ నగరానికి 30కిమీల దూరంలో ఉంది. ఆ ప్రాంతంలో ప్రభుత్వ ఆసుపత్రులు గాని, ప్రైవేటు ఆసుపత్రులు గాని లేవు. ఈ విషయమై 100పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయమని మంత్రిగారికి, ముఖ్యమంత్రి గారికి కూడా దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఇప్పుడు ఉన్న 30పడకల ఆసుపత్రిలో నెలకు 30కి పైగా సిజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయి. ఈ ఆసుపత్రికి కావాల్సిన వైద్య పరికరాలు మరియు వైద్య సిబ్బంది కూడా కొరత ఉంది. హెడ్ క్వార్టర్లో ఆసుపత్రి అభివృద్ధి ఇతరత్రా పనులు పూర్తి చేయాలని కోరుకుంటున్నాను.

మున్సిపల్ శాఖ మంత్రి గారికి సంబంధించిన ప్రశ్న. వర్ధన్నపేట నియోజక వర్గంలో నాలుగు మండలాలు ఉన్నాయి. నాలుగు

మండలాల్లో 31 గ్రామాలు గ్రేటర్ వరంగల్‌లో కలిసాయి. జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామాల్లో ఉంది. ఈ గ్రామాలు సిటీలో కలిసినా పేద కూలీలు, పేద రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు. దయ చేసి ఈ పథకం విలీనమైన గ్రామాలకు రావాలని కోరుకుంటున్నాను. గతంలో గుజరాత్ రాష్ట్రంలో ఈ విధంగా ఇచ్చారని తెలిసింది. గౌరవ మంత్రి గారు చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి ఖచ్చితంగా విలీన గ్రామాలకు న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాను.

11.40 ఉ. డా. సి. లక్ష్మారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన విషయాలను నోట్ చేసుకున్నాము. అది పరిశీలనలో ఉంది.

శ్రీమతి డి.కె. అరుణ(గద్వాల్) : అధ్యక్షా, పెద్ద ఎత్తున ఆర్ అండ్ బి నుంచి నిధులు స్యాంక్షన్ చేశామని మంత్రి గారు తెలిపారు. జిల్లాలో చాలా వరకు టెండర్లు కూడా పిలుస్తున్నట్టున్నారు. టెండర్లలో పాల్గొన్న కాంట్రాక్టర్లల్లో త్వరగా పనిని పూర్తి చేసే కాంట్రాక్టర్లను గుర్తించి వారికి పనులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అనుగొండ నుంచి మక్తల్ వరకు రూ. 15 కోట్లతో రోడ్డు మంజూరైంది. నాకు తెలిసినంత వరకు టెండరు చాలా లెస్‌లో వెళ్లిందని, ఆ కాంట్రాక్టరు జిల్లాలో పనులను త్వరగా చేసిన వ్యక్తి కాదనే సమాచారం ఉన్నది. నాలుగు నెలలు సమయం మాత్రమే ఉన్నందున ఇటువంటి విషయాలపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి, పనులను తొందరగా పూర్తి చేసే విధంగా చేయాలని సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : తప్పకుండా అధ్యక్షా,

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి (జనగామ): అధ్యక్షా, జనగామ నియోజక వర్గం బీద నియోజక వర్గం. ఎస్.సి, ఎస్.టి, వాడల్లో సి.సి. రోడ్లు పూర్తిగా లేవు. ఈ విషయాన్ని గత ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోలేదు. మోటర్ సైకిల్స్ రోడ్లపై దిగబడి పోయే హీనాతి హీనమైన పరిస్థితులున్నాయి. సి.సి. రోడ్లకు గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ పనులను ఎస్.సి, ఎస్.టి సబ్ ప్లాన్ కింద పనులు చేపడతారా? చెక్‌డ్యామ్స్ గురించిన వివరాలను కూడా సమర్పించినందున వాటికి సత్వరంగా నిధులు కేటాయించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి గారు రోడ్ల విషయంపై తెలిపిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్): అధ్యక్షా, ఈ నెల మొదటి వారంలో తెల్లవారు జామున మూడు గంటలకు మా నియోజక వర్గంలోని కొరివి, డోర్నకల్ మండలాల్లో మరియు మహబూబాబాద్ డివిజన్‌లో సుమారు 5-6 సెంటీమీటర్ల భారీ వర్షం కురవడంవల్ల, కల్లాల్లో ఎండబెట్టుకున్న మిర్చి పూర్తిగా తడవడంతో బాటుగా, వరదలో కొట్టుకొని పోవడం జరిగింది. ఎక్కడా కూడా ఎండబెట్టుకునే పరిస్థితులు లేనందున పూర్తిగా మిర్చి డ్యామేజ్ అయింది. రైతులు భారీగా పంటను నష్టపోయారు. నా నియోజక వర్గంలో సుమారు ఆ రెండు మండలాల్లో ఆరేడు వేల ఎకరాల్లో మిర్చి పంటను వేశారు. ఆరు కాలం కష్టపడి, ఎకరానికి రూ. 50వేల నుంచి లక్ష 20 వేల రూపాయల వరకు పెట్టిన పెట్టుబడి రైతులకి పంటను అమ్ముకునే దశలో వర్షం రావడం కారణంగా పంట చేతికి రాకుండా పోయింది. పంట చేతికి వచ్చే సమయంలో వర్షం కారణంగా వేలాది మంది గిరిజన, దళిత రైతులు పంటను నష్టపోయారు. ఈ విధంగా రైతులు కోట్లాది రూపాయల పంటను నష్టపోయారు. ఈ విషయాన్ని కలెక్టరు గారికి తెలపడం జరిగింది. ఈ వివరాలన్నీ కూడా ప్రభుత్వానికి పంపించడం జరిగింది. తప్పనిసరిగా ప్రభుత్వం పెద్ద మనసుతో రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఎకరానికి రూ.50వేల నుంచి లక్ష 20వేల రూపాయల వరకు పెట్టుబడిని పెట్టారు. ఎకరానికి 30 క్వింటాళ్లకి పైగా దిగుబడి వచ్చే సందర్భం. కానీ వర్షం కారణంగా పంటను నష్టపోయారు. నష్టపరిహారం కింద ఎకరానికి కనీసం రూ.50వేలు ఇవ్వాలని మీ ద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన విషయాన్ని నోట్ చేసుకున్నాము, తప్పకుండా పరిశీలిస్తాము.

MR. SPEAKER: Now, the House is adjourned for Tea break for ten minutes.

(The House then adjourned for Tea break at 11.45 A.M)

12.30 మ. THE HOUSE REASSEMBLED AT 12.30 P.M.

(HON'BLE SPEAKER IN THE CHAIR)

## 2016 -2017 సం.పు వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెటు) పై - సాధారణ చర్చ (కొనసాగింపు) (రెండవ రోజు)

**శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, ఈ రోజు కూడా నాకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉంటే ఈ సమాచారమంతా వినేవారు. ఇక్కడున్నటువంటి బాధ్యతగల మంత్రి వర్గం వారికి వివరిస్తారని నేను భావిస్తున్నాను. ప్రత్యేకంగా వారు ఇవాళ

** An asterisk before the name indicates confirmation by the Member.

యాదాద్రికి దైవ దర్శనానికి వెళ్లారు. యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారికి ఈ విషయాలన్ని గమనించే శక్తిని ఇవ్వాలనీ, అదే విధంగా, రాష్ట్ర ప్రజల ఆకాంక్షను, మా వివరణను రెండు మనసంలో పెట్టుకోవడానికి ఆ సందర్భమని నేను భావిస్తున్నాను. ఆర్థిక మంత్రిగారికి విజ్ఞప్తి చేయునదేమనగా ఈ గంట కాల వ్యవధిలో కాకపోయినా, 2015-2016కి సంబంధించినటువంటి రాబడి,వ్యయాల పుస్తకాలను వెంటనే సభ్యులకు అందజేస్తే వారికి కొంత అవగాహన వస్తుంది. రేపు మధ్యాహ్న సమయం వరకు ఈ పుస్తకాలను అందిస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ వ్యయానికి సంబంధించిన పుస్తకాలు ఆర్థిక శాఖలో ఉంటాయి. మీరు ఇవ్వడం లేదంటే మీరు హైడ్ చేస్తున్నారని భావిస్తున్నాము. 2015-2016లో వచ్చిన బడ్జెట్ రూ.84 వేల కోట్ల_ఆదాయం ఉంటుందని, 2016-2017సుమారు రూ.97 వేల కోట్లు నుంచి రూ.లక్ష కోట్లు ఉంటుందని భావిస్తున్నాను. ఈ బడ్జెట్ ప్రకారం మనం ఆశించిన లక్ష్యాలు ఏవైతే ఉన్నాయో, వాటికి అనుగుణంగానే కేటాయించినటువంటి కేటాయింపులలో ఆ మేరకు రాబడి లేదు కాబట్టి, మనం ఆ పథకాలను సంపూర్ణంగా అమలు చేయలేము. తప్పనిసరిగా ఏ పథకాలకు కోతపడుతుందో, ఏ పథకాలు వెనక్కుపోతాయో మాకు తెలియడం లేదు. వీటి గురించి సంవత్సరం తర్వాత మీరు సమావేశాలలో చెప్పినప్పుడు మాకు గుర్తు వస్తాయి. అన్ని సబ్జెక్టుల గురించి వివరించడానికి సమయం సరిపోదు కాబట్టి, అందులో కొన్నింటి గురించి చెబుతాను. 2014-2015లో మీరు పెట్టినటువంటి రూ.లక్ష కోట్లలో రూ.62 వేల కోట్లు మాత్రమే వచ్చాయి. 60శాతం బడ్జెట్‌ను మాత్రమే అమలు చేశారు. ఎస్‌సిలకు కేటాయించిన వాటిలో 34శాతం, ఎస్‌టిలకు 42 శాతం, బి.సి.లకు సంబంధించి 52శాతం ఖర్చు పెట్టారు. అదే విధంగా మైనారిటీలకు సంబంధించి కేవలం 30శాతం ఖర్చు పెట్టారు. బడ్జెట్‌లో సుమారు రూ.1100కోట్లు కేటాయిస్తే, కేవలం రూ.334 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. పేరుకే రూ.1100కోట్లు కేటాయించామని చాలా గంభీరంగా చెప్పారు. అంటే మిగతా కేటాయింపులన్నింటిని గురించి చెప్పడానికి చాలా సమయం పడుతుంది. అనేక మంది సభ్యులకు మాట్లాడటానికి అవకాశం కలగాలి కాబట్టి నేను త్వరగా మాట్లాడి ముగిస్తాను.

శ్రీ ఈటెల రాజేందర్: జానారెడ్డి గారు మాట్లాడినంతవరకు మాట్లాడనివ్వాలి. అందరు జాగ్రత్తగా వినాలి. ఏమన్నా అంశాలు ఉంటే రాసుకోవాలి. అంతే కానీ వారిని డిస్టర్బ్ చేయవద్దని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పి వెళ్లారు. ఆ మాట ప్రకారమే మేము అందరం వింటున్నాము. మరొక విషయం ఏమంటే జానారెడ్డిగారు హైడ్ చేస్తున్నారని అన్నారు. ఇది public domainలో ఉండేటువంటిది. దాస్తే దాగేది కాదు. మీ కళ్లముందే అవి ఉన్నాయి. ఎక్కడా కూడా హైడ్ చేసే ఆస్కారం ఉండదు. యాంబిషన్ ఉండిందవచ్చు, కొంత చేయాలన్న ఆరాటం ఉండవచ్చును, హైడ్ చేయడం ఉండదని దయచేసి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.జానారెడ్డి: గౌరవ ముఖ్యమంత్రిగారు సభను చాలా హుందాగా ముందుకు సాగిస్తున్నందుకు ఈ విషయం మీకే కాదు మా అందరికి చెప్పినట్లుగా భావించి సంతోషిస్తున్నాము. ఇదే సమయంలో నా ఉద్దేశ్యం హైడ్ చేయడం అంటే దాటవేయటమని అర్థం. ఈ గంటకు దాటవేయటమని అర్థం, అది దాగేది కాదు, రేపటిలోపు అవి మాకు అందుతాయని భావిస్తున్నాను. ఒకముఖ్యమైన విషయాన్ని ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. పారదర్శకమైనటువంటి ప్రభుత్వం ఉండాలని మనం హామీలు ఇచ్చాము. పారదర్శకత కొరకే ఈ రోజు సమాచార చట్టం వచ్చింది. కానీ, వెబ్‌సైట్‌లో ఉమ్మడి ప్రభుత్వం నుండి జి.ఓలను కంటిన్యూగా ఉండనివ్వకుండా వెబ్‌సైట్‌ను నిలిపివేస్తున్నారు. దీనికి ఈ ప్రభుత్వం వెంటనే సమాధానం ఇవ్వాలి. వెబ్‌సైట్ లో జి.ఓలు దొరకకపోవడం మూలంగా వాటి కోసం ఆఫీసర్ల చుట్టూ తిరగవలసి వస్తుంది. అదే విధంగా సమాచార చట్టం ద్వారా అప్లై చేయడానికి ప్రజలకు, మాకు ఇబ్బందికరంగా ఉంటుంది. వెబ్‌సైట్‌ను వెంటనే ఓపెన్ చేయాలని ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. హైడ్ చేస్తున్నారన్న విషయానికి ఏ విధంగా వెంటనే సమాధానం వచ్చిందో ఆ విధంగానే ఈ జి.ఓ విషయం కూడా అంత సీరియస్‌గా తీసుకొని వెంటనే వెబ్‌సైట్లను ఓపెన్ చేయించండి. ఈ బడ్జెట్ గురించి ఒకటి రెండు విషయాలను చెబుతాను. పంచాయతీ రాజ్ శాఖ విషయంలో ప్రణాళిక పద్దుల క్రింద ఎప్పుడూ కేటాయించిన మొత్తం ఖర్చు పెట్టలేదు.

**12.40 మ.** అప్పుడప్పుడు అన్నటువంటి విషయం. ఒకసారి మీకు గుర్తు చేస్తున్న విషయం ఏమంటే 1956 నుండి మొన్న 2013-2014 వరకు ఇరిగేషన్ శాఖలో, 46 శాతం తెలంగాణకు, 54 శాతం రాయలసీమ, ఆంధ్రాలకు కలిపి ఖర్చు పెట్టారు. 46 శాతం తెలంగాణ కోసం ఖర్చు పెట్టడమంటే అధికమా కాదా అనే విషయాన్ని ఒకసారి ఆలోచించమని మిమల్ని కోరుతున్నాను. ఇదే సందర్భంలో, ఇప్పుడు సబ్జెక్టు వేరే పోతోంది అయినా కూడా ఒకసారి పంచాయతీ రాజ్ గురించి ఒకమాట అనేస్తే సరిపోతుంది. ఈ బడ్జెట్ సందర్భంగా ప్రధానమైన విషయాలను, ఇరిగేషన్ శాఖ గురించి కొన్ని విషయాలను వివరించదలిచాను. ఈ రోజు సాగునీటి యొక్క అత్యవసరం సాగునీటి కోసం ఆవేదన, అందుకోసం ప్రభుత్వాలు చేస్తున్న కృషి ఎంత చేసినా తీరని ఆరాటం అందుకు అనుగుణంగా ఇంకా తొందరగా సాధించాలనే మీ తపనను అర్థం చేసుకున్నాం. సాధ్యాసాధ్యాల గురించి

అధ్యయనం చేయకుండా, లేదా దాని యొక్క సమయం ఎంత కాలంలో ఏ విధంగా తీసుకోవాలని ఆలోచించకుండా ముందుకు సాగుతున్నటువంటి విషయాలు, ఏది ముందు తీసుకోవాలి ఏది ముందు కాదు అనే విషయంలో ప్రజలు పడేటువంటి ఇబ్బందులు చాలా ఉంటాయి.

ఈ ప్రాణహిత చేవెళ్ల విషయంలో జరుగుతున్న పరిస్థితుల్లో మీరు ఒకటి, ఇంకొకరు ఇంకొకటి, నిపుణులు మరొకటి రకరకాలుగా మాట్లాడుతున్నారు. ఈ విషయంలో పారదర్శకంగా పూర్తి కావడానికి మీరు వచ్చిన తరువాత అయినా అఖిల పక్ష కమిటీని ఏర్పాటు చేసి వెంటనే దీనిపైన అధ్యయనం చేసి చర్చలు చేసి పారదర్శకత చూపించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా వివరాల జోలికి పోకుండా వెంటనే అఖిల పక్షాన్ని ఏర్పాటు చేయండి. ప్రాణహిత చేవెళ్ల 152 మీటర్ల దగ్గర సరైనటువంటి నీరు ఉన్నది. ఆ తరువాత ఆ నీటిని ఉపయోగించవచ్చును. కాని 152 మీటర్లని మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు కాబట్టి, మార్పులు, చేర్పుల విషయంలో ఆలోచించాల్సిన అవసరం వచ్చిందని, నిన్ననే మంత్రిగారు సమాధానం చెప్పినట్టుగా నేను బయట నుంచి విన్నాను. ఇదే ఇప్పుడు నేను అడుగుతున్నాను. ఈ విషయంలో ఎప్పటి నుంచో చాలా మంది సభ్యులు చెబుతున్నారు. ఒకసారి ఒక రిపోర్ట్ ఇస్తుంది, ఆ తరువాత మళ్లీ వాళ్లే ఇస్తారు. ఆ తరువాత సెంట్రల్ గవర్నమెంట్ ఒకసారి 160 టిఎంసి లు ఉన్నదన్నది. ఇంకొకసారేమో గవర్నమెంట్ తక్కువ పడుతుంది అన్నది. ఇంకొకసారేమో రకరకాల విషయాలు వచ్చాయి. అందుకని 152 మీటర్ల ఎత్తులో ఉందనే విషయం ఉంది కాబట్టి, మనమందరం కలిసి 152 మీటర్ల ఎత్తులోనే కట్టుకోవడానికి అనుమతించాల్సిందిగా మహారాష్ట్ర ప్రభుత్వానికి, ఆ రాష్ట్ర ముఖ్య మంత్రికి పదేపదే విజ్ఞప్తి చేద్దాము. బిజెపి తో సహా, అన్ని పక్షాలు కూడా ప్రయత్నం చేస్తాయి. ఒకవేళ మహారాష్ట్రకు వీలు కాకపోతే ప్రధానమంత్రి దగ్గర మొర పెట్టుకొని 152 మీటర్ల ఎత్తు దగ్గర మనకు ఇప్పించే విధంగా ప్రయత్నం చేయమని కోరుతున్నాను. మా సమయంలో వివిధ కారణాల చేత ఆ 152ను పూర్తి చేయనందుకు ఇవాళ జరిగే పరిణామాలను మనమందరం అర్థం చేసుకుంటున్నాం. దానికి కారణం ఏమిటంటే 152 మీటర్ల మీద ఈ రిజర్వాయర్ ఉంటే ఇది చాలా ఎత్తైన ప్రదేశంలో ఉంది కాబట్టి శాశ్వతత్వం కొరకు తక్కువ ఖర్చుతో ప్రజల మీద పెనుభారం పడకుండా ఉండడానికి వీలుంది. ఇప్పుడు రూ.38, 40 వేలది రూ.83 వేలు అయింది. దాని తరువాత దాని నిర్వహణ ఎన్ని వేలు అవుతుందో చెప్పలేము. అప్పుడే రూ.33,600 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఇప్పుడు రూ.6 నుండి 7 వేల కోట్ల వరకు నిర్మాణ ఖర్చులే అవుతాయి. ఆ తరువాత ఇంకా ఇంకా భారం పెరిగిపోయే ప్రమాదం ఉంది. అందుకని ఏ కాళేశ్వరం దగ్గర మీరు వందనో నూటా ఒకటో, నూటా రెండో తీసుకుంటే అక్కడ వున్నది 152, 148 నుంచి మనం కిందికి దిగొచ్చి 50 మీటర్లు కిందకు దిగి వస్తున్నాం. ఈ 50 మీటర్లనుంచి పైకి నీళ్లు తోడేటువంటి పరిస్థితి ఏళ్ల తరబడి వుంది. ఈ ఇబ్బందిని అధిగమించాలంటే తప్పనిసరిగా హెడ్ ఎక్కువ ఉన్న చోట కట్టవలసినటువంటి అవసరం ఉంది. కాని దానికున్న అవరోధాలను పోగొట్టాలంటే మనకున్న శక్తినంతా ఉపయోగించి పోరాడాల్సినటువంటి పరిస్థితి ఉంది.

ఎప్పుడు కూడా రెండు ప్రభుత్వాల మధ్య ఉన్నటువంటి నది రాజీ పడకుండా లేదా కన్విన్స్ కాకుండా లేదా ఇద్దరం ఒప్పుకోకుండా ఒప్పందం లేకుండా ప్రాజెక్టు పూర్తి కాదు. ఇది వాస్తవం. కాని ఒప్పించడం అనే విషయంలో, ఆ విధంగా కూడా 10,20 సంవత్సరాలు పెండింగ్‌లో ఉన్నటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఆ తరువాత కొన్ని సార్లు కేంద్ర ప్రభుత్వం పరిష్కరించినవి ఉన్నాయి. కొన్ని సార్లు కొందరు ముఖ్య మంత్రులు అంగీకరించినవి ఉన్నాయి. అక్కడ ఆ చీఫ్ మినిస్టర్ ఉన్నారు, ఇక్కడ ఈ చీఫ్ మినిస్టర్ ఉన్నారని మీరు చెబుతున్నారు. అక్కడ కాంగ్రెస్ పార్టీ ఉంది, అయినా ఏమి చేశారు అంటారు. ఏమి చేసినమో, ఏమైందో మేము కూడా మీ గందరగోళంలో పడి అంటే తెలంగాణ గొడవలో పడి ఆలస్యం అయిపోయింది. అందుచేత దాన్ని వదిలి పెట్టేయండి. వాదప్రతివాదాలతో ఇప్పుడు ఉపయోగం లేదు. ప్రజలకు న్యాయం జరగాలి, ప్రజల మీద పెనుభారం పడకూడదు, ప్రభుత్వాలు చేయకలిగే విధంగా వుండాలి. అందుకోసమే నా వాదన అనే విషయాన్ని మీరు గమనించాలని నేను మనవి చేస్తున్నాను. మీరు చూడలేదు, మన హరీష్‌రావు గారు చేయి లేపారు ఆయన మాట కూడా నేనే మాట్లాడాను. విషయం ఏమిటంటే దీంట్లో ప్రధానంగా నేను రిక్వస్ట్ చేసేది మొత్తం ఈ సభ యావత్తు, అవసరమైతే మొత్తం సభ్యులందరం ప్రధాని మోది గారి దగ్గర కూర్చొని ఈ ప్రభుత్వాన్ని ఒప్పించడానికి, ఆ ప్రభుత్వాలను ఒప్పించడానికి, ఇక్కడ ఎంత నష్టం జరిగిందో, ఆ నష్టానికంటే అధికంగా మహారాష్ట్ర లాభపడే విధంగా మన ద్వారా గాని కేంద్రం ద్వారా గాని ఇరుప్రక్కల నుంచి ఒప్పించడానికి ప్రయత్నం చేద్దాము. ఆ విధంగా దాన్ని సాధించడానికి ప్రయత్నం చేద్దాము. ఒకవేళ అది కాకపోతే మీరు పరిశీలించేటువంటి విషయం అఖిల పక్షం ద్వారా ఆలోచిద్దాము. ముందే అఖిలపక్షం అక్కడకు వెళ్లి ఈ ప్రయత్నం అంతా చేయడం సబబుగా ఉంటుంది. లేకపోతే ప్రజలకు పెనుభారం అవుతుంది. సుమారు ఇవాళ ఒక ఎకరాకు

ముప్పయి అయిదు లేదా ముప్పయి ఆరు వేల రూపాయలు కేవలం O&M అంటే కరెంటు ఖర్చులు నిర్వహణా ఖర్చులు. మూలధనం లేదు, వడ్డీ లేదు, పెట్టుబడి లేదు, అదంతా ప్రభుత్వం భరిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, ఇన్ని వేల కోట్లు భరించాల్సినటువంటి పరిస్థితి, అయినా భరిద్దాం ప్రజల కోసం. కాని ముందర తక్కువ ఖర్చుతో అయ్యే విధంగా సాధించే విధంగా మనం తీవ్రమైనటువంటి ప్రయత్నం చేద్దాం.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్ష, ఈ సభలో వారు చాలా అనుభవజ్ఞులు, అపారమైనటువంటి అనుభవం ఉన్నవారు. We respect him, at the same time ఇక్కడ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే చెప్పారు. దీని మీద లోతైన డిస్కషన్ చేయాల్సినటువంటి అవసరం ఉంది. గత ప్రభుత్వాలే చాలా ఓపెన్‌గా చెప్పాయి, మేము కొంత గందరగోళంలో పడి పట్టించుకోలేదు అప్పుడు పొరపాటైంది. ఆ పొరపాటును ఎలా సరిదిద్దాలి, మన ముందున్న ఆప్షన్స్ ఏమిటి, వాటన్నింటిని కూడా మేము ఈ రోజు ఫైండ్ ఔట్ చేస్తున్నాము. కాబట్టి ప్రభుత్వమే ఈ మార్పులు చేర్పుల విషయంలో నిర్ణయం తీసుకోవాలి.

పెద్దలు జానా రెడ్డిగారికి మేము తెలియజేసేదేమిటంటే c.w.c. ఒక లేఖ వ్రాసింది. ఆ లేఖ కాపీ కూడా మీకు పంపిస్తాను. తుమ్మిడిహట్టి దగ్గర ప్రతిపాదించినటువంటిది, అక్కడ నీటి లభ్యత కూడా తక్కువగా ఉంది. మనకు అవసరమైన 160 టి.ఎం.సి. ల నీళ్లు తీసుకునే అవకాశం తుమ్మిడిహట్టి దగ్గర లేదనే విషయం తెలియజేస్తూ మన రాష్ట్రానికి కేంద్ర జలవనరుల శాఖ ఒక లేఖ వ్రాసింది. ఇప్పుడు మీరు 152 మీటర్ల ఎత్తులో కట్టినా 160 టి.ఎం.సి.లు మనం అక్కడ తీసుకునే అవకాశం లేదు. దానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునే అవసరం ఉంది.

రెండవ విషయం ఏమిటంటే, ఇవి పూర్తిగా గ్రావిటీ ద్వారా వస్తాయని అంటున్నారు. మరి దీంట్లో కూడా 39 నుంచి 40 మీటర్ల లిఫ్టు ఉంది. కాబట్టి ప్రభుత్వం అన్నీ ఆలోచించే నిర్ణయం తీసుకుంది. ఏమంటే ఒక పక్క నుంచి తప్పుడు మెసేజ్ పోవద్దని నేను మధ్యలో ఇంటర్‌ఫియర్ అయ్యాను. వేరే ఉద్దేశ్యం లేదు. వారంటే మాకు చాలా గౌరవం వుంది. దీని మీద లోతైనటువంటి చర్చ సభలో ఎక్స్‌క్లూజివ్‌గా పెట్టుకుందాము. ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో, నిజాయితీతో తెలంగాణ పంట పొలాలకు నీళ్లు రావాలనే ఉద్దేశ్యంలో ఉంది. గతంలో పెట్టిన ప్రాజెక్టులు నీళ్లు వచ్చే ఉద్దేశ్యంతో పెట్టలేదు. 16,00,000 ఎకరాలకు నీళ్లు యిచ్చే ప్రాణహితలో కేవలం 11 టి.ఎం.సి. ల రిజర్వాయర్‌లు ఆ రోజు పెట్టారు. ఈ 11 టి.ఎం.సి.ల రిజర్వాయర్ల కెపాసిటీతో నీళ్లు ఇవ్వలేమని c.w.c. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు లేఖ వ్రాసింది. దాన్ని 160 టి.ఎం.సి.ల కెపాసిటీకి మనం పెంచుతున్నాము.

12.50 మ. ప్రభుత్వం అన్నీ ఆలోచించి నిర్ణయం తీసుకుంది. ఒకవైపే తప్పుడు మెసేజ్ పోవద్దని నేను మధ్యలో ఇంటర్‌వీన్ అయ్యాను తప్ప ఇంకొకటి కాదు. వారంటే మాకు చాలా గౌరవం ఉంది. దీని గురించి సభలో లోతైన చర్చ పెట్టుకుందాము. ప్రభుత్వం చిత్తశుద్ధితో నిజాయితీతో తెలంగాణ పంట పొలాలకు నీళ్లు రావాలనే ఉద్దేశ్యముతో పెట్టాము. గతంలో నీళ్లు రావాలని పెట్టలేదు. 16లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే ప్రాణహితలో కేవలం 11 టిఎమ్‌సిల కెపాసిటీ గల రిజర్వాయర్లు ఆరోజు పెడితే, సిడబ్ల్యుసి ఈ పదకొండు టిఎమ్‌సిల కెపాసిటీతో పెడితే నీళ్లు ఇవ్వలేమని వ్రాసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వ్రాసింది. 165 టిఎమ్‌సికి మనం పెంచుతున్నాము.

శ్రీ కె. జానారెడ్డి: ప్రభుత్వం చెప్పేటప్పుడు కాని లేక మమ్ములను అందరిని పిలిచి మాట్లాడినప్పుడు కాని మంత్రిగారు, ప్రభుత్వం సవివరంగా వివరాలను ఇవ్వవచ్చు. ఆ వివరాలన్నీ నాకు తెలుసు. సభకు కూడా తెలియాలి కాబట్టి ఓ.కె. అయినా నేను చెప్పేది అంతా మంచిదా, కాదా, ఇది వద్దని, ఇదే కావాలనే మీ ధోరణి ఎలా ఉందనేది చెబుతాను. మేము ప్రాణహిత ఇటునుంచే వెళ్లాలని, మీరు అక్కడి నుండి వెళ్లాలని, ఎక్కడ నుండి వెళ్లినా సాధ్యాసాధ్యాల గురించి, ఇప్పుడున్న వెనుభారాల గురించి, అసలు ఇప్పుడున్నది సరైందా, కాదా అని ఆలోచించే అవసరాన్ని నొక్కి వక్కాణిస్తున్నాను. ఈ విషయంలో 152 అడుగులు ఉంటే మీరు కూడా చెప్పారు. సంతోషమే కదా. 152 అడుగులకు ఒప్పించడానికి ఇప్పటికే మీరు ప్రయత్నం చేశారు సంతోషము. నాలుగు సార్లు వెళ్లి వచ్చారు.

శ్రీ టి. హరీష్‌రావు: నాలుగుసార్లు వెళ్లాము. అలా చెప్పాలంటే చాలా చెప్తాము.

శ్రీ కె. జానారెడ్డి: కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలో ఉంది. రాష్ట్రంలో బిజెపి పార్టీ ఉంది బిజెపి పార్టీ వాళ్లని కూడా తీసుకుని వెళ్లి మా రాష్ట్రానికి న్యాయం జరగడానికి, 152 అడుగులు ఒప్పించడానికి మనం వెళ్లి కేంద్రంలో సాధ్యమైనంత ప్రయత్నం చేద్దాము. అందుకోసం అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయమని, ప్రధానమంత్రి వద్దకు వెళ్లి మన ప్రయత్నం సాగించడానికి వీరు ఎక్కడి వరకు వెళితే అక్కడికి పోదాము. అన్ని ప్రయత్నాలు చేద్దామని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

పాలమూరు రంగారెడ్డి విషయాన్ని కూడా ఒకసారి గమనించవలసిన అవసరం ఉంది. అసలు ఈ రోజు ఏ ప్రాజెక్టు అయినా సరే బెనిఫిట్‌కాస్ట్ రేషియోలో కొంత హెచ్చు తగ్గులున్నాయి. కొంత భాగాన్ని మోయడం అంటే ఫైనాన్స్ కోడ్ లాంటి ఇతరం విషయాలు ఎన్నో ఉంటాయి. అధ్యక్షా, నీటి లభ్యత విషయం గురించి చాలా క్షుణ్ణంగా పరిశీలించకుండా ముందుకు సాగితే వచ్చేటువంటి ఇబ్బందులను బాధలను ఈ ప్రభుత్వం పరిశీలించిందా? ముందుకు సాగవలసిందే. కాని ఈ అధ్యయనం చాలా తీవ్రంగా త్వరగా చేయవలసిన అవసరం ఉంది. ప్రాణహిత చేవెళ్ల గురించి అఖిల పక్షంతోపాటు వెంటనే వెళ్లాలి. రెండు మూడు నెలల్లో జరిగిపోతుంది అది కూడా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీకి వెంటనే తెలియ పరచాలి. ప్రాణహిత చేవెళ్ల, కాళేశ్వరం అన్నిటి గురించి వెంటనే వెళ్లే ఏర్పాటు చేయమని డిమాండ్ చేస్తున్నాను. పాలమూరు రంగారెడ్డి విషయంలో సర్‌ప్లస్ వాటర్ మీద ఆధారపడి మన ప్రాజెక్టుల నిర్మాణాలున్నాయి. నెట్టెంపాడు, కల్వకుర్తి, ఎఎమ్ఆర్ ప్రాజెక్టులున్నాయి. కోయిలసాగర్‌కు అస్యూర్డ్ వాటర్ ఉంది. ఈ ప్రాజెక్టులకు మనకు ఆల్‌రెడీ 77 టిఎమ్‌సిల నీరు కావాలి. ఇంకా కల్వకుర్తికి 15 టిఎమ్‌సిల నీరు ఇంకా కావాలని మొదలు పెట్టాము. అంటే సుమారు 92 టిఎమ్‌సిల నీటి కెపాసిటితో మన నిర్మాణం జరుగుతుంది. ఈ విషయంలో గమనించవలసిన అంశం ఏమిటంటే సర్‌ప్లస్ నీరు ఎంత ఉందనే విషయం లెక్కలు కట్టి ఉంటారు. మీరు ఎలా లెక్కలు కట్టారో మీ వివరణలో వివరించండి. భీమాకు అస్యూర్డ్ వాటర్ ఉన్నది. నెట్టెంపాడుకు, కల్వకుర్తికి, ఎఎమ్ఆర్ ప్రాజెక్టులకు లేదు. అందుచేత ......

శ్రీ కడియం శ్రీహరి: ఎస్ఎల్‌బిసికి ఉంది.

శ్రీ కె. జానారెడ్డి: లేదు, లేదు. ఓకె. ఉంటే సంతోషం . నాకే కాక దేశానికి, రాష్ట్రానికి సంతోషం . వారు తరువాత కరక్టు చేసుకుంటారు. ఎఎమ్ఆర్ ప్రాజెక్టు అఖిల పక్షం అన్ని పార్టీలు కలిసి ఆనాడు వెళ్లాము. 30 టిఎమ్‌సిల వాటర్ తెలంగాణకు అన్యాయం జరిగింది. ఆ రోజు అంగీకరించి, ఆ విధంగా మొదలు పెట్టిన ప్రాజెక్టు. దీని గురించి ఆరోజు సిడబ్ల్యుసికి వ్రాశారు, ప్రాసెస్‌లో ఉంది. 30 సంవత్సరాలు నడిచినా ఏమి జరగలేదు. విషయం అదీ సంగతని చెప్పే విధానం రెండు రాష్ట్రాలకూ లేదు. 77+15 కల్వకుర్తికి 92 టిఎమ్‌సి కాని, ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు 150టిఎమ్‌సికి ఇచ్చాము, ఇప్పుడు 77 టిఎమ్‌సికి ఇచ్చారు. 225 టిఎమ్‌సిల మీద ఆధారపడి నిర్మాణం చేస్తున్నాము. కాని ఏ నిర్మాణం పూర్తి కాలేదు, ఎవరూ సఫిషియంట్‌గా వాడుకోలేదు. ఈ లోపల బ్రిజేష్ కమిటీ ట్రిబ్యునల్ వచ్చింది. ఆ ట్రిబ్యునల్ ఆల్‌రెడి నోటిఫై చేయలేదు కాని నిర్ణయం చెప్పారు. సర్‌ప్లస్‌లో ఉన్న వాటర్‌ను తిరిగి మహారాష్ట్ర ద్వారా కర్నాటకకు, ఆంధ్రప్రదేశ్‌కు పంచేశాడు. ఆ వాటాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 194 టిఎమ్‌సిలు వచ్చాయి, 254 టిఎమ్‌సిలు కర్నాటకకు ఇచ్చారు. ఒకవేళ ఇప్పుడు సుప్రీంకోర్టు మన వాదనలను ఒప్పుకుంటే వెంటనే ప్రాజెక్టుల నిర్మాణం మొదలవుతుంది. ఈ సంవత్సరం అస్యూర్డ్ వాటర్ రాలేదు. సర్‌ప్లస్ వాటర్‌కు ఇబ్బంది ఉన్నది. అలా అయినా మనకు 194 టిఎమ్‌సి నీళ్లు రావాలి. వాటర్ వస్తుందనుకుంటే 194 టిఎమ్‌సిలు రావాలి. 194టిఎమ్‌సిలలో మన షేరింగ్ అంటే మీరందరూ వాదించినట్టుగా నేను కూడా మీతోపాటు కలిసి సగభాగం రావాలని కొట్లాడతాము. మీకు సహకరిస్తాము. అయినా 194లో 87 మనకు రావాలి. 92 టిఎమ్‌సిలు సర్‌ప్లస్ వాటర్ మనకు రావాలి. కాని ఈ 92 టిఎమ్‌సిలు కూడా లేదు. అది వాడుకోవడానికి కూడా లేదు. అదే లేదంటే, రంగారెడ్డి పాలమూరుకు ఇంకెక్కడి నుండి సర్‌ప్లస్ వాటర్ వస్తుంది? ఈ విషయంలోనే ఇంకొక ప్రమాదం ఉంది. నెట్టెంపాడు, కల్వకుర్తి, ఎఎమ్ఆర్ ప్రాజెక్టులున్నాయి. ఎఎమ్ఆర్‌కు అయినా క్రింద ఉంటే టన్నెల్ ద్వారా గుంజుకోవడానికి వీలుంటుంది. కాని ఈ నీరు వాడుకోవడానికి 90 రోజులు లిఫ్టింగ్ పెట్టుకున్నారు. ఇక్కడ అనాలసిస్ ఏమిటంటే అంతకు ముందు సర్‌ప్లస్ వాటర్ మీద ఆధారపడినా ఐదు సంవత్సరాలకు గాను రెండు సంవత్సరాలలో వస్తుందని నిర్మాణం చేపట్టాము.

1.00 మ. అవతల వారి వాటా తీసుకున్న తరువాత మనకు 30 రోజులు సమయం ఉంటుంది. 30 రోజుల లోపలే మనం నీటిని తీసుకోవాలి. నెట్టెంపాడు కల్వకుర్తికి సంబంధించి లిఫ్ట్ పెట్టాము. 30 రోజులలోనే నీళ్లు లాక్కోడానికి వెంటెనే పంపులను పెట్టాలి, కెపాసిటీని పెంచాలి, ఎలక్ట్రిసిటీని ఉపయోగించుకోవాలి. అప్పుడే ఈ ఎనిమిది లక్షల ఎకరాలకు నీళ్లు అందుతాయి. ఎనిమిది లక్షల ఎకరాలకు విఘాతం కలగకుండా చూడాలి. ఏ ప్రభుత్వానికైనా ఇది ప్రధాన బాధ్యత అని మనవి చేస్తున్నారు. ఇది ఒక పద్ధతి. పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించి మీరు నీటిని ఏ విధంగా తీసుకొస్తారు? మీరు ఏ విధంగా నీటిని తెస్తామన్నా మీకు కోఆపరేట్ చేస్తాము. కాని 30 రోజులలోనే నీటిని తెచ్చుకోవాలి. కెపాసిటీని వెంటనే పెంచాలి లేకపోతే నీళ్లు సరిపడా రావు. అది కూడా 4 టీఎంసీలు తీసుకోవాలి. పంపులు పెట్టకపోతే నీళ్లు రాకుండా మధ్యలో ఆగిపోయే ప్రమాదం ఉంటుంది. పోతిరెడ్డి పాడు ద్వారా

44,000 క్యూసెక్కుల నీటిని తెచ్చుకోవచ్చని ఉమ్మడి రాష్ట్రంలో అనుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉంటే కనుక, అడ్జస్ట్ చేసి, కన్విన్స్ చేసే అవసరం ఉంటే 44,000 క్యూసెక్కులు తీసుకోడానికి అవకాశం ఉండేది. ఎట్టి పరిస్థితులలోనూ మనకంటే వాళ్లకు ఒక చుక్క కూడా ఎక్కువ పోవడానికి నీళ్లు లేదని మనవిచేస్తున్నాను. వాళ్లు గేట్లు తెరుస్తామంటే పోలీసులను పెట్టైనా సరే అడ్డుకోవాలి. ఆ విధంగా ఆపలేకపోతే ఏమి చెయ్యలేము, నీళ్లంతా అటు వెళ్లిపోతాయి. ఇక్కడ నీళ్లు ఉండవు. మీరు మాట్లాడడానికి అవకాశం లేదు. ఏమాత్రం సర్ప్లస్ వాటర్‌కి సంబంధించి మనకంటే ఎక్కువ వెళ్లడానికి అవకాశం ఉండకూడదు. ట్రైబ్యునల్ నిర్ణయించినా, గవర్నమెంట్స్ నిర్ణయించుకున్నా, ఇద్దరి మధ్య ఒప్పందాలు జరిగినా, వారికి ఒక్క చుక్క కూడా నీరు ఎక్కువ పోవడానికి అవకాశం ఉండకూడదు. వాళ్లు నీళ్లు ఎక్కువ తీసుకెళ్లే ప్రమాదం ఉంది. దానిని నిరోధించే మెకానిజాన్ని వెంటనే తయారుచెయ్యాలి. అది బోర్డ్ ద్వారా కంట్రోల్ చేస్తారో లేక ఏ పద్ధతిలో చేస్తారో చూడండి. నీటి వాటాకు సంబంధించి కోర్టులో కేసు ఉంది. నీళ్ల విషయాన్ని అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది. 23 వేల కోట్ల రూపాయలు ఈ ప్రాజెక్టుకు ఖర్చు అవుతుంది. ఎంత ఖర్చు అయినా ఫరవాలేదు, ప్రజలకు నీళ్లు ఇవ్వాలి. పరిస్థితులలో ఎక్కడైనా చిక్కు వస్తే, ఆ ఇబ్బందులను అధిగమించడానికి మీరు చేపట్టే మెకానిజం ఏమిటి? ఆ ఆలోచనను మాకు అందించండని నేను గుర్తు చేస్తున్నాను. ప్రజల మీద భారం పడకుండా ఉండడానికి మనం ముందుజాగ్రత్తగా ఉండాలి. అందుకోసం మొదలుపెట్టిన ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయవలసిన అవసరం ఉంది. మొదలుపెట్టిన 3-4 ప్రాజెక్టులను పూర్తి చేసి సంవత్సరంలోనో, ఆరు నెలలోనో నీళ్లు ఇచ్చే ప్రయత్నం చేస్తే ప్రజలకు చాలా ఉపయోగంగా ఉంటుంది. మీరు అధ్యయనం చేసి ఉంటారు. జలయజ్ఞంలో భాగంగా 47 లక్షల ఎకరాలకు నీళ్లిస్తామని అన్నారు. ఇప్పటికే 8 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చామని చెబుతున్నారు. ఆ మాట మేము చెప్పాము, మీరు కూడా చెబుతున్నారు. మంత్రి గారు కాస్త రిసీవ్ చేసుకోండి. ఆ విషయాన్ని మేము చెప్పాము, మీరు చెప్పారు, ఏంటి తేడా? ఎస్ఆర్ఎస్‌పికి సంబంధించి ఫేజ్. 2 లో నాలుగు లక్షల ఎకరాలలో మూడు లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చామని చెప్పారు. మేము రెండు లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చామని చెప్పాము. మీరు మూడు లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చామని చెబుతున్నారు. ఎస్ఆర్ఎస్‌పికి సంబంధించి నల్గొండ జిల్లాలో నీళ్లు పారుతున్నాయా? వరంగల్ జిల్లాలో లక్షా పదిహేను వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలి. కడియం శ్రీహరి గారు అక్కడ కూర్చొని ఉన్నారు. వారు అంతకు ముందు ఇరిగేషన్ మినిస్టర్‌గా పనిచేశారు. ఆ విధంగా పారుతుందా అని నేను అడుగుతున్నాను. కాలువలు తవ్వారు. నీటికి సంబంధించిన ఇబ్బందులు చాలా ఉన్నాయి. ఆ మధ్య హరీష్‌రావు గారు చూశారు. ఎస్ఆర్ఎస్‌పి నుండి ఒక కాలువను బాగు చేస్తే ఎక్కువ క్యూసెక్కుల నీళ్లు వస్తాయని చెప్పారు. ఏదైతే ఏమిటి, 8 లక్షల ఎకరాలకు నీళ్లందించామన్నారు. అది పోనూ సుమారు 39 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలి, చేవెళ్ల, రంగారెడ్డిలో 16 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామన్నారు. ఆ ప్రాసెస్ జరుగుతుంది కాబట్టి, 16 లక్షల ఎకరాలు పోతే, ఇంకా సుమారు 24 లక్షల ఎకరాలకు నీటిని అందించవలసి ఉంటుంది. మిగిలిన 24 లక్షల ఎకరాలలో 8 లక్షల ఎకరాలకు సంబంధించిన నీటిని మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఇవ్వవలసి ఉంది. అగ్రిమెంట్ వాల్యూ ప్రకారం ఈ 24 లక్షల ఎకరాలకు కేవలం రూ.16,000 కోట్లు అవుతుంది. ఎస్కలేషన్‌ని దృష్టిలో పెట్టుకుంటే, ఇటీవల విడుదల చేసిన జీఓ ప్రకారం ఇంకా కొన్ని వేల కోట్ల రూపాయల ఖర్చు పెరుగుతుంది. రీ ఇంజనీరింగ్, రివైజ్డ్ ఎస్టిమేట్స్ ఇలా ఏవైనా కావచ్చు, ఖర్చు పెరిగే అవకాశం ఉంది. ఆ విధంగా 30-35 వేల కోట్ల రూపాయలు పెరిగే అవకాశం ఉంది. ఆ డబ్బుతో 24 లక్షల ఎకరాలకు ఈ రెండు సంవత్సరాలలో నీళ్లు ఇస్తే ప్రజలు సంతోషిస్తారు. ఆ విధంగా చేస్తే మిగిలిన విషయాలపై కూడా ప్రజలకు నమ్మకం కలిగే అవకాశం ఉంటుంది. మొదలు పెట్టిన పనికి అంటే, 34 వేల కోట్ల రూపాయలతో 24 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వకుండా మిగతా విషయాలలో వాదోపవాదాలు, చర్చలు ఎందుకు?

శ్రీ టి. హరీష్‌రావ్ : మీ సూచనను స్వీకరిస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : మీకు చాలా చాలా ధన్యవాదాలు. ఈ ప్రభుత్వానికి నా విజ్ఞప్తి ఏమిటంటే, ఈ 24 లక్షల ఎకరాలకు సాగునీటిని ఇచ్చే కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి ప్రయత్నం చేయండి. ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టైనా సరే ఆ కార్యక్రమాన్ని పూర్తి చెయ్యండి. ఏఎంఆర్ ప్రాజెక్టు ద్వారా , టన్నెల్ ద్వారా, గ్రావిటీ ద్వారా నీళ్లు వస్తే లాభం చేకూరుతుంది. పోతిరెడ్డి పాడు ప్రాజెక్టు ద్వారా నీళ్లు తీసుకోడానికి వాళ్లు అక్కడ ప్రయత్నం చేస్తే, మనం ఇక్కడ టన్నెల్ ఓపెన్ చేసి, గ్రావిటీ ద్వారా నీళ్లు తీసుకోవచ్చని మనవి చేస్తున్నాను.

**1.10 మ.** అందుకని ఇవి తొందరగా కావాలంటే అవసరమైన నిధులను కేటాయించి అత్యవసరమైన ఆ కెనాల్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేస్తే ప్రభుత్వానికి మరియు ప్రజలకు మేలు జరుగుతుందని గుర్తు చేస్తున్నాను.

(డెప్యూటి సీ.ఎం శ్రీ కడియం శ్రీహరి గారి నుంచి అంతరాయం)

నాకు చేత కాలేదనే నువ్వు వచ్చావు కదా. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నేను చేసిన కృషిఫలితమే A.M.R ప్రాజెక్టు. లేదంటే ఈరోజు ఆ ప్రాజెక్టు ఉండేది కాదు. అధికార పార్టీ సభ్యులకు కావాలంటే రేపు సంబంధిత బుక్‌లెట్ ఇస్తాను. బి.జె.పిలో ఇంద్రసేనారెడ్డి గారు, జైపాల్ రెడ్డి గారు, ఇంకా కొంతమంది బ్రతికి ఉన్నవాళ్లు 20 మంది ఆ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. నేను ఒక్కడినే వాదించాను. అక్కడ వారిచ్చిన అబ్జర్వేషన్‌లు కొన్ని ఉన్నాయి. ఆ తరువాత దానికి శంకుస్థాపన చేయించి పనులు మొదలు పెట్టించి ఆ కార్యక్రమం కొనసాగింపు చేయడం వలన నేడు AMR ప్రాజెక్టు ద్వారా నల్గొండ జిల్లాలో రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందుతున్నది. అయినప్పటికీ సదరు ప్రాజెక్టుకు సంబంధించి పనులు ఇంకా పూర్తి స్థాయిలో చేయాల్సి ఉన్నది. కానీ గడచిన ముప్పై సంవత్సరాలలో పనులను వేగవంతంగా పూర్తి చేయనందుకు బాధ పడుతున్నాను. ప్రస్తుతం టీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగులో ఉన్న పనులను పూర్తి చేస్తుందని ఆశిస్తున్నాను.

ఇరిగేషన్ విషయంలో ఇంతకంటే ఇంకా ఎక్కువ అవసరం లేదు. టూకీగా 24 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు పెండింగు పనులను పూర్తిచేస్తే సరిపోతుంది. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి గారికి ఇరిగేషన్ విషయంలో ఇప్పటికే మూడు, నాలుగుసార్లు రాతపూర్వకంగా విజ్ఞప్తులు చేయడం జరిగింది. మరొక ప్రధానమైన విషయమేమిటంటే ఒక టి.ఎం.సి వాటర్ ద్వారా 15వేల ఎకరాలకు సాగునీరు అందించడం అనే అంశం వీలు కాదు. ప్రభుత్వం ఆ రకంగా దేవాదుల, ప్రాణహిత, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులలో దీనిని ప్రతిపాదించారు. ఒక టి.ఎం.సికి 10వేల ఎకరాలు పారడమే అతి కష్టంగా ఉంటే 15వేల ఎకరాలు పారడానికి ఇబ్బందికరమైన పరిస్థితే కాకుండా దాంట్లో డ్రిప్, సూక్ష్మ బిందు సేద్యాన్ని పెడతామన్నారు. ఇది పెట్టడానికి డి.పి.ఆర్‌లో ఎలాంటి ప్రొవిజన్ పెట్టలేదు. ఒకవేళ ప్రొవిజన్ పెడితే సుమారు రూ.2 లక్షలు ఖర్చు అవుతుంది. ఈ విషయాన్ని గమనించమని నేను లెటర్లు రాయడం జరిగింది.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి మన రాష్ట్రంలో సుమారు మూడున్నర లక్షల ఎకరాలు లిఫ్ట్ ఇరిగేషన్ కింద ఉంటే వివిధ పరిస్థితులలో రెండున్నర లక్షల ఎకరాలు డీఫంక్ట్ అయ్యాయి. కేవలం వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు పెడితే పొలాలకు సాగునీరు అందుతుంది. కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు వేల కోట్లు ఖర్చు పెట్టుకుంటూ ఉన్న లిఫ్టులను బాగుచేయడానికి వెయ్యి కోట్లు ఖర్చు చేయకపోతే ఎలాగని ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. ఈ సందర్భంగా నేను కొన్ని లెటర్లను ఇరిగేషన్ శాఖ మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారి అడ్వైజర్ గారికి, ఇరిగేషన్ సెక్రటరీ గారికి కూడా పంపించాను. ఈ విషయంలో ప్రభుత్వానికి మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. సర్‌ప్లస్ వాటర్ మీద కూడా రీడింగ్స్ తెప్పించి పది సంవత్సరాల డేటాను కలెక్ట్‌చేసి ఎంత నీరు ఎక్కువ వచ్చింది, ఎన్ని రోజులు వస్తాయనేది అధ్యయనం చేసిన తరువాత 24 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ముందుకెళ్లాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఈ దశలో సంబంధిత ప్రతులను గౌరవ సభాపతి గారికి పంపించారు)

బడ్జెట్ విషయంలో భాగంగా రెండు విషయాలను ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను. పంచాయతీరాజ్‌కు శాఖ ఆధ్వర్యంలో ఉన్న గ్రామాలలో రోడ్లు వేసిన తరువాత దానిని గొప్పగా న భూతో న భవిష్యత్ అని ఈ ప్రభుత్వం చెబుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం 2003-04 నుంచి 2013-14 వరకు సుమారు 12వేల కిలోమీటర్లు పంచాయతీరాజ్‌లో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల నిధులు, ఆ తరువాత వివిధ రకాల నిధులతో 12వేల కిలోమీటర్ల మేరకు బి.టి రోడ్లను వేశాము.

శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి (మైకు లేకుండా): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వేయించి ఉంటారు.

శ్రీ కె. జానారెడ్డి గారు: ఒక్క తెలంగాణ ప్రాంతంలోనే వేశాము. ఆంధ్రప్రదేశ్ గురించి ఇక్కడ మాట్లాడటానికే అవకాశం లేదు. గౌరవ డెప్యూటీ స్పీకర్ గారు రికార్డులను తెప్పించుకొని పరిశీలిస్తే తెలంగాణ ప్రాంతంలో వేయించామా లేదంటే ఆంధ్రప్రదేశ్‌లో వేయించామా అనేది తెలుస్తుంది. ఒకవేళ నేను చెప్పినట్లుగా తెలంగాణ ప్రాంతంలో వేయలేదంటే ఈ శాసనసభలో నేను ఉండను. నేను అథారిటేటివ్‌గా మాట్లాడుతున్నాను. మా ప్రభుత్వం 2003-04 నుంచి 2013-14 వరకు సుమారు 12వేల కిలోమీటర్లు బి.టి రోడ్లు వేయగా అప్పుడు రూ.20 లక్షలు ఖర్చు అయ్యేది ఇప్పుడు రూ.48 లక్షలు అవుతున్నది. అందుకనే మంత్రి గారికి తెలియజేస్తున్నదేమిటంటే మీరు చేస్తున్న డబుల్ లేన్ రోడ్లు ఎక్కడ అవసరం ఎక్కడ అవసరం లేదో ఆలోచించి చర్యలు చేపడితే బాగుంటుంది. రోజు మొత్తంలో

రెండు బస్సులు కూడా తిరగని ఏరియాకు ఎక్కడైనా సింగిల్ రోడ్డు సరిపోతుంది. ప్రభుత్వమంటే ఒక కుటుంబంలో ఉన్న సొమ్మును ఎంత పొదుపుగా వాడి కుటుంబాన్ని చక్కగా నిర్వహణ చేస్తామో ఆ రకంగా నిర్వహణ చేయాలి. ఆ విధంగా నిర్వహణ చేయాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. కాబట్టి ఎక్కువగా బస్సులు గానీ లారీలు గానీ తిరగని రోడ్లకు సంబంధించి ఉన్న సింగిల్ రోడ్లనే చక్కగా మరమ్మతులు చేస్తే బాగుంటుంది, ఆ విధంగా ప్రభుత్వ ఖజానాపై భారం కూడా తగ్గుతుంది. ఉన్న నిధులతో అదే మండలంలో ఇంకొకచోట అవసరమైనచోట డబుల్‌లేన్ రోడ్లు వేయండి. మా ప్రభుత్వం పది సంవత్సరాలలో 12వేల కిలోమీటర్ల బి.టి రోడ్లు వేయించడమంటే ఈ ప్రభుత్వం కూడా మా పద్ధతిలోనే ఇప్పటివరకు పోతున్నట్లుగా కనిపిస్తున్నది. పంచాయతీరాజ్ శాఖలో సుమారు నాలుగువేల కోట్ల రూపాయలు మంజూరు చేశారు. నాకు సమాచారమున్నంత మేరకు ఇప్పటివరకు రూ.1200 కోట్లు పేమెంట్లు చేసినట్లుగా అర్థమవుతున్నది.

1.20 మ.

ఇంకా రూ.2800 కోట్ల రూపాయల పని చేయాల్సి ఉంది. ఇంకనూ మీకు మూడు సంవత్సరాల సమయం మాత్రమే మిగిలి ఉన్నది. ఈ రెండు సంవత్సరాల్లో ఈ విధంగా ఖర్చు చేసినట్లైతే, ఈ మంజూరు చేసిన రోడ్ల పనులకే ఇంకో రెండు సంవత్సరాల సమయం పడుతుంది. పంచాయతీ రాజ్ విషయంలో ఇప్పుడు మంజూరు చేసినవి చేయడానికి ఇంకో రెండు సంవత్సరాలు పడుతుంది. అదే ఆర్ అండ్ బి విషయంలో రూ.12 000కోట్లు మంజూరు చేశారని మీరు ఉదయం ఇచ్చిన పేపర్‌లో ఉన్నది. ఆ తరువాత రెన్యువల్ మొదలైనవి పోగా రూ.9000కోట్ల పని నిర్మాణంలో ఉన్నది. కొన్నింటికి అగ్రిమెంట్ కాలేదు. మరికొన్ని అగ్రిమెంట్ జరిగి నిర్మాణం మొదలు పట్టలేదు. నువ్వు ఏటా రు.2500 కోట్ల మేరకు పని చేయాలి. (గౌరవ మంత్రి గారిని నువ్వన్నందుకు సారీ) అంతకు ముందు రూ.2500 కోట్లు, ఈ సంవత్సరం రూ.2000 కోట్లు కేటాయించినట్లుగా ఉన్నది.ఇంచుమించు రూ.4500కోట్లను పెట్టారు. అనగా ప్రతి ఏటా రూ.2500 కోట్ల చొప్పున పని చేస్తే సుమారు మూడు నుంచి నాలుగు సంవత్సరాలు పడుతుంది. మీకు ఈ సమయం అయిపోయింది. మరల మీకు వచ్చే జీ.ఓలు లేవు. లాస్ట్ ఇయర్ జీ.ఓలు, కాగితాలు ఇస్తారు. పనులు మొదలు పెట్టారు. దట్సాల్.

(అంతరాయం)

మీరు ఒక్కసారే రూ.15000 కోట్లకు పనులిచ్చి, ఆ రూ.15000 కోట్లకు పనులివ్వడాన్ని చూసి మీరు సంతసిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిందన్న ఆత్మ తృప్తి. ఇవి మూడు సంవత్సరాలు సాగుతాయని చెబుతున్నాను. అవసరమైతే మరో పది కోట్ల రూపాయలని ఇవ్వమని చెబుతున్నాను. పంచాయతీ రాజ్ విషయంలో మరో రూ.1000-1500 కోట్లను గ్రామీణ ప్రాంతాలకు ఇవ్వాల్సి ఉన్నది. ఆర్ అండ్ బి విషయంలో ఉన్నది సరిపోతుంది. గత ప్రభుత్వం కూడా కిలోమీటర్ సైజ్‌గా చాలా దగ్గరగా ఉన్నదని, మీరు కూడా చేయాలని, చేసినదాంట్లో దానిని, దీనిని కూడా పోల్చే ముందు, విమర్శించే ముందు గుర్తుంచుకుంటారని ఈ విషయాన్ని చెబుతున్నాను. మిమ్మల్ని విమర్శించి, నెగటివ్ చెప్పడానికి మాత్రం చెప్పడం లేదు. మిమ్మల్ని పాజిటీవ్ లైన్‌లో పట్టుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఎనర్జీ సబ్జెక్టును చకచకా పూర్తి చేస్తాను. బాధ కలుగకుండా విషయాన్ని అర్థం చేసే ప్రయత్నం చేస్తున్నాను. ఎనర్జీ విషయంలో మొత్తం కంట్రీలో విద్యుత్ ఉత్పత్తి డిమాండ్ కన్నా 2శాతమే తగ్గింది అనే విషయాన్ని నిన్ననే ఒకసారి చెప్పాను. గత ప్రభుత్వాలే ఇంత తక్కువ కొరతకు చేరుకునేలా చేశాయని తెలియజేస్తున్నాను. స్వతంత్రం వచ్చి 60సంవత్సరాలు దాటినాకూడా ఈ దేశంలో ఇంకా విద్యుత్ కనెక్షన్ లేని 13-14వేల గ్రామాలున్నాయని ప్రధాని మోదీగారు చెప్పారు. ఈ విషయాన్ని స్వీకరిస్తున్నాము.ఇదే విషయాన్ని మీరు కూడా అప్పుడప్పుడు అంటుంటారు. మంత్రి రామన్న గారు ఈ విషయాన్ని వినాలని కోరుకుంటున్నాను. అధ్యక్షా, ఈ దేశంలో ఉన్న 6 లక్షల గ్రామాల్లో కేవలం 15వేల గ్రామాలు మాత్రమే మిగిలాయంటే, ఆ ఆరు లక్షల గ్రామాలని పూర్తి చేసిన ఘనత గత ప్రభుత్వానిది కాదా అని అడుగుతున్నాను. అదేవిధంగా ఈ రాష్ట్రంలో కూడా మేము మొదలుపెట్టిన భూపాలపల్లి ప్రాజెక్టుని మీరు పూర్తి చేశారు. సింగరేణి, జైపూర్ విషయంలో 1200 మెగావాట్లకు గాను 600 మెగావాట్లు మాత్రమే పూర్తయ్యింది. మిగతా రెండు, మూడు నెలల్లో వస్తుందటున్నారు. భూపాల పల్లి, జైపూర్ లను ఆ రోజు చేసినందునే ఈ రోజు కరెంటు కటకట తగ్గింది. వివిధ కారణాల వల్ల, కాంట్రాక్టర్ జాప్యం వల్ల ఆలస్యం అయ్యింది. మనందరం కలిసి చేసిన ఏ ప్రాజెక్టు కూడా 4-5 సంవత్సరాల కన్నా తక్కువ సమయంలో పూర్తి కాదు. 48 నెలల్లో పూర్తి కావాలనే సెంట్రల్‌గైడ్ లైన్స్ ఉన్నాయి. ఒక్కోసారి రెండు, మూడు నెలలు ముందుకు పోవచ్చును. ఒక సంవత్సరం పైకి పోవచ్చు. మీరు చేసిన, మేము చేసిన సింగరేణి చేయడానికి 5 సంవతర్సాలు పట్టింది. భూపాల్ పల్లి ప్రాజెక్టు 6 సంవత్సరాల సమయం పట్టింది. ఆ 1800మెగా వాట్ల కరెంట్‌రావడం వల్ల రాష్ట్రానికి

మేలు జరిగింది. ఎన్టీపీసీ కొరకు కొట్లాడుదాం. త్వరగా పూర్తి చేద్దాము. పదే పదే మేము చేయలేదనొద్దు. రాబోయే కొన్ని పరిస్థితులను మీ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాను. ఈ రోజు మొదలు పెట్టిందే కానీ టేకాఫ్ కాలేదు. యాదాద్రి ఇప్పుడే మొదలు కాదు. సోలార్, భద్రాద్రి. భద్రాద్రి విషయంలో ముఖ్యమైనది మణుగూరు. అధ్యక్షా, సబ్ క్రిటికల్ 2 X 270 మెగావాట్ల ప్రాజెక్టుని 33 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. బిహెచ్ఈఎల్‌తో ఈ విషయమై ఒప్పందం జరిగిందన్నారు. దానిలో ఇప్పటికే ఆలస్యం జరిగింది. వారు చెప్పిన పరిస్థితుల్లో వచ్చే పరిస్థితి లేదు. సూపర్ క్రిటికల్‌కు సబ్ క్రిటికల్‌కు ఆరు నుంచి ఎనిమిది నెలలు తేడా ఉంటుంది. మాకు తెలిసినంత వరకు ఉత్పత్తి ఖర్చు, మిగాతా ఖర్చులన్నీ కలుపుకొని 2 X 270 మెగావాట్ల సామర్థ్యం కల సబ్ క్రిటికల్‌కు ప్రతి సంవత్సరం సుమారు రూ.300-400 కోట్ల రూపాయల నష్టం కలుగుతుంది. ఇది 25 సంవత్సరాల ప్రాజెక్టు. కావున, ఈ మణుగూరు మూలనా సుమారుగా 7500 కోట్ల రూపాయల నుంచి పది వేల కోట్ల రూపాయల మేరకు నష్టం జరిగే పరిస్థితి ఉన్నది. సూపర్ క్రిటికల్ ప్రాజెక్టు విషయంలో 6 నెలలు అధిక సమయం అయినప్పటికి, ఎంత డబ్బైనా ఖర్చు ఆ సాంకేతికను కొనుగోలు చేసుకున్నట్లైతే సాధ్యమైనంత మేరకు ఈ రాష్ట్రానికి భారం కలుగకుండా ఉంటుందని మీ అందరికి మనవి చేస్తున్నాను. గతంలో ఈ విషయం గురించి తెలియజేసిన సందర్భంలో అధ్యయనం చేయమనే చెప్పాను కానీ, ఇంతవివరంగా చెప్పలేదు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుంచి వెయ్యి మెగావాట్లను కొనుగోలు చేయాలని అనుకున్న విషయంలో కారిడార్ లేనందున ఒకటి రెండు సంవత్సరాల సమయం పడుతుంది. కరెంటు ఏ రేటు కొంటున్నారనే విషయాన్ని తెలియజేయలేదు. విద్యుత్‌ని ఏ రేటుకు కొంటున్నారనే విషయాన్ని విద్యుత్‌శాఖ మంత్రి గారు తెలియజేసినట్లైతే పరిస్థితిని, గిట్టుబాటు ప్రకారం ఏమైనా సలహాలు ఇవ్వడానికి మాకు కూడ అవకాశం ఉంటుంది. కారిడార్‌ని సుమారు రెండు సంవత్సరాల సమయం పట్టి, ఆ కరెంటుని మనం తీసుకోకపోతే, ఆ రేటు యూనిట్‌కు రూ. 5.25 లేదా రూ.5.50 అవుతుందనుకుంటే , కారిడార్ పూర్తైతే ఉత్తర భారతదేశంలో కావాల్సిన మేరకు కరెంటు ఉన్నది. అక్కడ రూ.4.25 నుంచి రూ. 4.50 లకే యూనిట్ విద్యుత్ దొరుకుతుంది. మనం సంవత్సరాల తరబడికావాల్సినంత కొనుగోలు చేసుకోవచ్చు. అటువంటి భారాన్ని పడకుండా చూడాలని, ఆ విధంగా అలర్ట్‌గా ఉండాలని, అధ్యయనం చేయమని, పోల్చి చూసుకోవాలని ప్రభుత్వానికి పదేపదే విజ్ఞప్తి చేస్తున్నాను.

1.30 మ. సోలార్ విద్యుత్ విషయంలో చాలా మంది బయట నుండి వచ్చేవారు 4.25పైసలకు ఇస్తున్నామని చెబుతున్నారు. ఇది వాస్తవమా? ఒకవేళ ఇది వాస్తవమైతే మీరు 5.50-5.70పైసలకు ఎందుకు అగ్రిమెంట్ చేసుకున్నారు? ఈ విధంగా చేస్తే రాష్ట్రానికి నష్టం కాదా. ఈ అగ్రిమెంట్‌ను వెనక్కు తీసుకుని 4.25పైసలకు ఇచ్చేవాళ్లతో అగ్రిమెంట్ చేసుకుంటే ఈ ప్రభుత్వానికి లాభం, ఉపయోగము, ప్రజలకు న్యాయమని చెబుతున్నాను. కరెంట్ విషయంలో జెన్‌కో బ్యాక్‌డౌన్ చేస్తున్న మాట వాస్తవం కాదా? జెన్‌కో ప్రొడక్షన్‌లో కొంత అంటే రోజుకు వందో, రెండొందలో, ఐదొందలో ఆపేసుకుంటున్నారు. ఎందుకు ఆపేసుకుంటున్నారు? ప్రైవేటు వాళ్ల వద్ద ముందు జాగ్రత్త చర్యగా 15వందలో, 2వేల కోట్లకో అగ్రిమెంట్ చేసుకున్నాము. ఆ అగ్రిమెంట్ ప్రకారం మనం కొనాలి. ఎందుకంటే పీక్ డిమాండ్ ఉన్నప్పుడు కష్టమని అగ్రిమెంట్ చేస్తున్నారు. అందులో తప్పు లేదు. కానీ, ఏదైనా 85శాతం కరెంట్ మనం కొనకపోతే పెనాల్టి కట్ అవుతుందని ఒప్పందం ఉంది. అంటే ఏ కంపెనీ వద్ద నుండైనా మనం 6రూపాయలకు కరెంట్ కొంటూ ఆపేస్తే ఆ కంపెనీకి ఒక యూనిట్‌కు 1.25పైసలు పెనాల్టీ ఇవ్వాలి. కానీ, మన జెన్‌కో కంపెనీ వద్ద కరెంటును ఆపుకుని బయట కొంటున్నట్టుగా మాకు సమాచారం ఉంది. అంటే జెన్‌కో కంపెనీ 500యూనిట్లు ఆపుకుని అక్కడ 500 యూనిట్లు 6రూపాయలకు కొనాలి. మన జెన్‌కో కంపెనీవారు వారికి స్థిర ఛార్జి 2-3రూపాయలు కట్టాలి. అంటే ఈ 2+6 =8 రూపాయలు అవుతుంది. కానీ వారిది ఆపేసి మనం తీసుకుంటే రూ.3.80పైసలు జెన్‌కోకు చెల్లించాలి, రూ.1.20పైసలు వారికి పెనాల్టీ కట్టాలి. అంటే మనకు 5రూపాయలు అవుతుంది. కానీ, వాళ్ల వద్ద తీసుకుంటే రూ.8.00 అవుతుంది. 3రూపాయలు లాభం వస్తుంది. ఈ విధంగా జెన్‌కో కంపెనీ బ్యాక్‌డౌన్ చేయకుండా ఉంటే మనకు ఎంత లాభం వస్తుంది. కరెంటుకు ఇచ్చే సబ్సిడీ తగ్గుతుందని మనవి చేస్తున్నాను. మాకు ఉన్న సమాచారం ప్రకారం జెన్‌కో ఇప్పటికే 11వందల మిలియన్ యూనిట్లు బ్యాక్‌డౌన్ చేస్తున్నది. అంటే 3వందల మిలియన్ యూనిట్లు నష్టము వస్తుంది. ఈ విషయమై ఎప్పుడైనా ఆలోచించారా, సమీక్షించారా అనేది అర్థం చేసుకోమని మనవి చేస్తున్నాను. బ్యాక్‌డౌన్ చేసుకోవడం వలన ఎన్టీపీసీ నుండి తక్కువ ధరకు వచ్చే విద్యుత్తును తీసుకోవడం కూడా తగ్గించేసాము.

నేను చెప్పబోయే విషయాన్ని నోట్ చేసుకోమని ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఆంధ్ర ప్రాంతంలో ఉన్న కొన్ని ఉత్పత్తి కేంద్రాల్లో వారికి సర్‌ప్లస్ అయిన అగ్రిమెంటులు రద్దు చేసుకున్నారు. తరువాత

మన అవసరం కొద్దీ మనం కొనుకున్నాము. వారు రద్దు చేసిన తరువాత అంతకన్నా తక్కువ ధరకు కొన్నామా లేక ఎక్కువ ధరకు కొన్నామా అనే విషయం సభకు చెప్పాల్సిన అవసరం ఉంది. దీనిని బట్టి, ప్రభుత్వ పని తీరు ఏవిధంగా ఉందో తెలుసుకొనే అవకాశం ఉంటుంది.

9గంటల విద్యుత్తు ఇస్తామని చెప్పారు. కానీ, దీనికి ఇవ్వాల్సిన 3-4వేల కోట్ల రూపాయల సబ్సిడీకి సంబంధించి బడ్జెట్‌లో పెట్టలేదు. ఈ మొత్తం అదనంగా మీరు చెల్లించాలి. మీరు ఇవ్వలేకపోతే డిస్కంలో అప్పు తీసుకుంటున్నారు. ఆ విధంగా డిస్కంలో అప్పుల పాలు అయ్యే ప్రమాదం ఉంది. 2018వ సంవత్సరానికి 23-24వేల మెగావాట్ల కరెంటు ఉత్పత్తి అవుతుందని మీరు చెప్పారు. మణుగూరు ఇంకా క్లియర్ కాలేదు, కొత్తగూడెం టేకప్‌లో ఉంది, యాదాద్రి ఎక్కడో ఉంది. ఇంకా ఎంత లేదన్నా 4సంవత్సరాల కాలం కావాలి. అందుచేత 2018నాటికి 23-24వేల మెగావాట్లు కాదు గాని ఎంతో కొంత వస్తుందేమో. చాలా స్పీడ్ చేస్తే మణుగూరు రావాలి. ఈ విషయాలన్నీ ముందుస్తుగా కనిపెట్టి ఏరాష్ట్రం నుండైనా అగ్రిమెంట్ చేసుకున్నవి గాని, తక్కువకు తీసుకున్నవి గాని ఈ ప్రభుత్వం మీద, ప్రజల మీద భారం పడకుండా కాపాడవచ్చనీ, కాపాడుకోమనీ నేను సలహా ఇస్తున్నాను.

చివరగా, జెన్‌కో బ్యాక్‌డౌన్ మరియు భద్రాద్రి విషయాల్లో పెను భారం పడుతుందా లేదా అనే విషయంపై న్యాయ నిపుణులతో ఒక కమిటీ వేయించి ఇది వాస్తవమా కాదా అని వెంటనే నివేదిక తెప్పించి నిర్ధారణ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

కొద్ది సమయంలో చాలా విషయం ఉంది కానీ, ఇప్పటికీ సభ్యులు చాలా ఓపికగా ఉన్నారు. టూకీగా కొంత చెప్పి నేను వదిలేస్తాను. అసలే ఉన్నది కొద్ది డబ్బు అందులో సుమారు 4వేల 7వందలకు పైగా ఎస్‌డిఎఫ్ పెట్టుకుంటే ఆ డిపార్ట్‌మెంట్లు ఖాళీ అవుతాయా లేక ముఖ్యమంత్రి గారు బాకీ ఇస్తారా ఏదో ఒకటి ఆలోచించమని కోరుకుంటున్నాను. ఏ విధంగా అయినా ప్రభుత్వ డబ్బే అనుకోండి. అయినా సరే ఇంత పెద్ద ఎత్తున పెట్టుకుంటే ఇది కూడా రికార్డే. పంచాయతీ రాజ్, రోడ్లు మరియు భవనాలు, ఎనర్జీ, వెల్ఫేర్‌కు కూడా డబ్బు తక్కువ అయిందని, పరిశ్రమలు ఇంకా చేపట్టలేదు. రాష్ట్రానికి ఈ సంవత్సరం సుమారు 40వేల ఎంప్లాయ్‌మెంట్ అనే సమాచారం ఉంది కానీ, అవన్నీ ఎక్స్‌పెక్టేషన్ చేసినవే. మీరు ప్రయత్నం చేయండి. మేము కూడా సహకరిస్తాము. నిరుద్యోగ సమస్య త్వరగా పూర్తి కాని విషయం తెలుసు. కేజీ టు పీజీ అనేది ఎక్కడ వేసిన గొంగళి అక్కడేగా ఉంది. ఇప్పటికే 2సంవత్సరాలు అయింది. ఎప్పుడు మొదలు పెడతారు. అప్పులు ఇవ్వమని అన్నారు ఈ విషయం జనాలకు అర్థం అయింది. ఇప్పుడే రెడ్యా నాయక్ గారు కరువు పరిస్థితి గురించి మాట్లాడారు. ఒక ప్రక్క చూస్తే వడగండ్లవాన కుమ్మరిస్తుంది. కనీసం కరువు జిల్లాలకైనా పాత బకాయిలు వెంటనే చెల్లించడానికి ప్రయత్నం చేయండి. ఏమి చెబుదును, భగీరథకు సంబంధించి గృహ నిర్మాణానికి సంబంధించి బడ్జెట్‌లో లేనే లేదు. ప్రతి సంవత్సరం IAY లో ఇచ్చిన సుమారు 300కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు. ఇది అధర్మం కాదా. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లనిర్మాణం విషయం మీ ఇష్టం. కనీసం IAY లో సుమారు 60వేల ఇండ్ల కొరకు నిర్మాణం సుమారు 200-300కోట్లు వస్తే, అందుకు మీ వాటా కలిపితే 4-5 వందల కోట్లు. సుమారు నాలుగున్నర లక్షల ఇండ్లకు పైగా నిర్మాణానికి ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నారు. మూడున్నర లక్షల ఇండ్లు నిర్మాణానికి మధ్యలో ఉన్నాయి. వాటిని పూర్తి చేస్తే, మీకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టేది తగ్గుతుంది. ప్రభుత్వానికి ఇబ్బంది కూడా ఉండదు. ఇవి పూర్తి అయితే మూడు లక్షల మంది అర్హులు లేకుండా పోతారు. ఇస్తున్నామని పోయిన బడ్జెట్ నుండి చెబుతున్నారు. ఇప్పటి వరకు ఇవ్వలేదు అనే బాధతోనే చెబుతున్నాను.

**1.40 మ.** అధ్యక్షా, గృహ నిర్మాణ పరిస్థితి గుహలోకి చేరింది. గ్రామ జ్యోతికి నూనె లేక వెలగడం లేదు కానీ పెద్ద ప్రచారం చేశారు. కె.టి.ఆర్. గారు మీరే చెప్పారు మధ్యాహ్నం నీటి కొరకు సరైన నిధులు లేక ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. 12శాతం రిజర్వేషన్ రిజర్వ్‌లో పడ్డది. మూడెకరాల భూమి మూలకు పడ్డది. పరిశ్రమల పునరుద్ధరణకు పునఃశ్చరణ లేదు, ఆలోచన లేదు.

(సభ్యుల నుంచి ఆహా, ఓహో అంటూ నవ్వులు.....)

ఇటువంటి పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తు చేస్తున్నానంతే, చాలా విషయాలున్నాయి. రెండు పడక గదుల ఇళ్లు కట్టాలంటే, రూ.15లక్షల నుండి 20లక్షల డిమాండ్ ఉంది. మీరు మన ఊరు, మన ప్రణాళిక ప్రవేశ పెట్టారు. వాటి రికార్డ్సులో సేకరించిన వివరాల్లో 20 లక్షల మందికి ఇళ్లు కావాలన్నారు.

(మీరు మొదలుపెట్టారు కనుకనే మేము కడుతున్నాము అని కె.టి.ఆర్ గారు అన్నారు.)

మేము మొదలు పెట్టి వదిలిపెట్టాము, కనుకనే మీరు ఆ పనులను చేయగలుగుతున్నారు. కనుకనే మీరు అక్కడ ఉన్నారు, మేము ఇక్కడ ఉన్నాము. మీరు అక్కడ నుండి వెళతారేమోనని

మిమ్మల్ని జాగ్రత్త చేస్తున్నాను. రెండు పడక గదుల ఇళ్లు నిర్మించాలంటే సుమారు రూ.లక్ష నుండి లక్షా నలభైవేల కోట్ల రూపాయలు కావాలి. ఈ డబ్బును అప్పుగా తెస్తామంటున్నారు. ఎంత డబ్బును అప్పుగా తెస్తారు. ఎప్పుడు ఆ అప్పును కడతారు. సంవత్సరానికి సుమారు రూ.50వేలు వారికి కట్టాలి. రూ. 60వేలు ఇచ్చారు మొదలుపెట్టామంటున్నారు. లక్ష గృహాలను మంజూరు చేశారు కానీ పంచినే లేదు. ఈ సంవత్సరం కూడా లక్షఅనౌన్స్ చేశారు కానీ ఏవీ టేక్ఆఫ్ కావు. ఎందుకంటే, కాంట్రాక్టరు రాకనో, భూమి లేకనో, నిధులను పెంచలేకనో, నిధులు లేకనో, ఇటువంటి రకరకాల కారణాల వల్ల పనులను చేయలేరు. ఎస్.సి, ఎస్.టిలకు సుమారు 20లక్షల మందికి మూడు ఎకరాల భూమిని ఇవ్వాలని ప్రతిపాదించారు. నా లెక్క ప్రకారం 20-30లక్షల కుటుంబాలకు పెంచిన ధరతో అరెకరా, ఎకరా ఇస్తే, రూ.లక్ష నుంచి లక్షా యాభై వేల కోట్లు అవుతుంది. విశ్వ నగరం రూ.50వేలతో ముందుకు సాగనివ్వడానికి ప్రయత్నం చేయండి. అంటే రూ.50వేలు అప్పుగా అని అర్థం.మిషన్ భగీరథ పనులు జరగాలంటే రూ.10వేల కోట్లు తీసుకోకుంటే పని పూర్తవుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉదయ్ పాలసిని మీరు అంగీకరించారు. ప్రస్తుతం పదమూడున్నర కోట్ల రూపాయలు బాకీ ఉన్నాయి. దానిని రూ.10వేల కోట్లకు మార్చుకోవాలి. లేదంటే దానిపై పడే వడ్డీ ఈ సంవత్సరం నుంచే కట్టాలి. మరీ పదమూడు కోట్ల రూపాయలకు గ్యారంటీ ఇవ్వాలి. ఆ అప్పు మనపై పడుతుంది. మీరు బడ్జెట్‌లో చూపించినది రూ.1,30వేలకోట్లు, కానీ మీరు బాకీ ఉన్నది రూ.6-7లక్షల కోట్లు. మూడు టర్మ్స్ ఉన్నా కూడా ఈ మొత్తం డబ్బుతో అప్పు రాదు, పని కాదు. పరిస్థితి ఈ విధంగా ఉంటుంది. మొత్తం అప్పులతోనే నడపాలి. ఇటువంటి పరిస్థితుల్లో ఈ అప్పులు మరల ఎలా వస్తాయి. రెండు మూడు సంవత్సరాల తరువాత, మన రెవెన్యూని బట్టే అప్పులు ఇచ్చే పరిస్థితి ఉంటుంది. మన రెవెన్యూ బ్యాలెన్స్ చూసి అప్పులు ఇవ్వాలా లేదా అని ప్రతి బ్యాంకు, ఇన్స్టిట్యూషన్ ఆలోచించే పరిస్థితి వస్తుంది. కనుక ఇచ్చిన హామీలకు రూ.6లక్షల కోట్లు కావలసి వస్తుంది. ఈ రూ.6లక్షల కోట్లను కట్టేందుకు కనీసం 12 సంవత్సరాలు పడుతుంది. మరొక టర్మ్ పూర్తైనా కూడా ఇందులోని సగం పని కూడా పూర్తి అవదు. ఇటువంటి పరిస్థితులున్న తరుణంలో ఈ ప్రభుత్వం వివరాలను అధ్యయనం చేసి, ఆలోచించి ముందుచూపుతో ఈ రాష్ట్రంపై భారం పడకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా, కేవలం ప్రతిపక్షాలని విమర్శతో కూర్చోబెడదామనో, మాట్లాడకుండా చేయాలనే ప్రయత్నం చేయకుండా, మీ పనిలో మీరు నిమగ్నమై ప్రజలకు మీరు న్యాయం చేయడానికి ముందుకు సాగుతుంటే, మీరు ఒకవేళ కూలబడ్డా కూడా వెంటనే పైకి లేపుతూ ముందుకు సాగించడానికి మేము ప్రయత్నం చేస్తాము. అదే విధంగా ఈ ప్రభుత్వానికి సహకరిస్తాము. నేను చెప్పిన ఈ సత్యాలను దీర్ఘంగా ఆలోచించమని మీ అందరికీ మనవి చేస్తున్నాను. ఇప్పటి వరకు అనేక విషయాలను మీకు తెలియపరిచాను. అందరూ ఓపికగా సహకరించడమే కాక, మొత్తం ప్రతిపక్షం పక్షాన వినవలసిన మాటలను, చేయవలసిన పనులు చేస్తారో లేదో కానీ, వినాలనే మీ దీక్షకు చాలా సంతోషం. ఈ విషయంపై నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు సభకు, అధ్యక్షుల వారికి, ధన్యవాదములు.

MR. SPEAKER: The House is adjourned to meet again tomorrow at 10.00 AM.

(The House then adjourned at 1.46 PM to meet again at 10.00 AM on Friday, the 18th March, 2016.)

**"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."**